




Truth of News

# సూర్య వాస్తవం

RNI NO : APTEL/25/A0239

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్








సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 263 | గురువారం 02 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# ఆర్థిక సంక్షోభంలో దక్షిణాసియా

- ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం
- పొదుపు చర్యలను ప్రారంభించిన ప్రభుత్వాలు

టెహ్రాన్-సూర్య వాస్తవం

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధం నెల రోజులు దాటినా..సద్దుమణిగే సూచనలు ఇప్పట్లో కనిపించటం లేదు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంలో ఇప్పటివరకు 2వేల మందికిపైగా ఇరానీయులు మృతి చెందారు. భారీ సంఖ్యలో ప్రజలు నిరాశ్ర యులయ్యారు. ముఖ్యంగా ఇరాన్‌పై జరుగు తున్న దాడుల్లో పాఠశాలలు, ఆస్పత్రులు, వినోద కేంద్రాల వంటి ఇరాన్ పౌర మౌలిక సదుపాయాలను అమెరికా లక్ష్యంగా చేసు కుంటోంది. అదే విధంగా ఇరాన్ ప్రతీకార దాడుల వల్ల పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలు, ఇజ్రాయిల్‌లో కూడా ప్రాణనష్టం జరిగినట్టు నివేదికలు వచ్చాయి. అయితే.. ప్రత్యక్ష మరణాలు, విధ్వంసానికి మించి, ఈ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావాన్ని చూపింది. ముడి చమురు ధరలు విపరీతంగా పెరగడానికి కారణమైంది. మొత్తం ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తుండడంతో దేశాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గల్ఫ్ దేశాల్లో అధిక సంఖ్యలో దక్షిణాసియా జాతీయులు ఉండటం, గల్ఫ్ దేశాలు ఈ



ప్రాంతానికి ప్రధాన ఇంధన ఎగుమతిదారులుగా ఉండటం వల్ల, ఈ యుద్ధం యొక్క పరోక్ష ప్రభావాలకు పొరుగున ఉన్న దక్షిణాసియా ప్రాంతం ప్రధానంగా సంక్షోభానికి గురైంది. పర్షియన్ గల్ఫ్ దేశాలలో

- మిగతా 2లో..



# అమరావతికి లోక్‌సభ ఆమోదం

- నేడు రాజ్యసభ ముందుకు.. వైసీపీ వాకౌట్
- 'మూజువాణి ఓటు' తో ఆమోదం

2



# రాజధానిగా 'మావిగన్'!

- అమరావతికి వ్యతిరేకం కాదంటూనే జగన్ కొత్త ప్రతిపాదన
- దేశంలోనే అతిపెద్ద కుంభకోణం
- అన్నిటిపైనా విచారణ జరిపిస్తాం
- నిధులన్నీ ఒకేచోట పెడితే ఇతర ప్రాంతాలకు నష్టం

అమరావతి-సూర్య వాస్తవం

అమరావతికి వ్యతిరేకం కాదంటూనే ప్లాన్-బి పేరిట వైసిపి అధినేత జగన్ కొత్త ప్రతిపాదన చేశారు. తాడేపల్లిలో వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన పోర్టు సిటీ మచిలీపట్నం, విజయవాడ, గుంటూరుల హైవేలను కలుపుతూ కొత్త రాజధానిని ఏర్పాటు చేయాలని అన్నారు. మచిలీపట్నంలోని 'మ' విజయవాడలోని 'వి' గుంటూరులోని 'జియుఎన్-గన్'లను తీసుకుని మావిగన్ అని పేరు పెట్టాలని సూచించారు. ఆ పేరులో 'గన్' ఉందనుకుంటే వేరే పేరు ఏదైనా పెట్టవచ్చని అన్నారు. మచిలీపట్నం నుండి విజయవాడ; విజయవాడ నుండి గుంటూరు మధ్య ఇప్పటికే 110 కి.మీ హైవే ఉందని,

- మిగతా 2లో..

# ఏపీలో రామరాజ్యం స్థాపన

- ఒంటిమిట్టలో సీఎం చంద్రబాబు నాయుడు
- జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన కళ్యాణ వేదిక
- శ్రీరాముడు, శ్రీవారి అనుగ్రహంతో ప్రజా రాజధానిగా అమరావతి



ఒంటిమిట్ట, బ్యూరో ఇన్‌చార్జి

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి సన్నిధిలో బుధవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ సీతారాముల దివ్య కళ్యాణోత్సవం అనంతరం కళ్యాణ వేదిక వద్ద భక్తులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదాలతో ముఖ్యమంత్రి వేదికపై తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఒంటిమిట్ట శ్రీరాముడు మరియు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి అనుగ్రహంతో ఆంధ్రప్రదేశ్‌లో రామరాజ్యం స్థాపన జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం

- మిగతా 2లో..



ఒకే ఒక రాజధాని...

# అమరావతికి ఇక తిరుగులేదు

- సీఎం చంద్రబాబు

అమరావతి-సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు లభించిన గౌరవమని ఆయన అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక పరిణామంతో రాజధాని భవిష్యత్తుపై

- మిగతా 2లో..

# ఎల్డీఎఫ్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టే...

- కమ్యూనలిస్టు మోడీ.. కమ్యూనిస్టు విజయన్ ఇద్దరూ ఓడాలి
- అప్పుడే కేరళంకు మంచి రోజులు
- బీజేపీకి లక్ష్మణ రేఖ గీసింది యూడీఎఫ్‌య్యే
- కేరళం ఎన్నికల ప్రచారసభల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ -సూర్య వాస్తవం

కేరళంలో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్)కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టేనని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ కమ్యూనలిస్టు ప్రధాని మోడీ..తివేంద్రం కమ్యూనిస్టు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ఓడగొడితేనే ఆ రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని ఆయన తెలిపారు. వారిద్దరివి విభిన్న భావజాలాలైనా... భావాలొక్కట్టేనని వ్యాఖ్యానించారు. ఎల్డీఎఫ్.. బీజేపీల మధ్య ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న రేవంత్ రెడ్డి కేరళంలోని నేమం సహా పలు నియోజకవర్గాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ నియోజక వర్గంలో యూడీఎఫ్ అభ్యర్థి కేఎస్ శబరీనాథన్ తరపున పూంథురలో సీఎం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన

- మిగతా 2లో..



# మాణికం ఠాగూర్‌కు ఒక్క తెలుగు ఎంపీ అయినా మద్దతివ్వకపోవడం ఈ గడ్డ చేసుకున్న దౌర్భాగ్యం

- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

అమరావతి-సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ ఎంపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి జీవన్మరణ సమస్య అయిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనలో ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని, వారు ప్రధాని మోదీ

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి







# ఏపీలో రామరాజ్యం స్థాపన

(మొదటిపేజీ తరువాయి)

ఒంటిమిట్టలోని ప్రాచీన శ్రీ కోదండరామాలయాన్ని టీటీడీ ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇటీవల పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసే బిల్లుకు ఆమోదం లభించినట్లు వెల్లడించిన ముఖ్యమంత్రి, దేవేంద్రుడు పాలించిన దేవతల రాజధాని అమరావతి స్ఫూర్తితో ప్రజల రాజధానిని అభివృద్ధి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రీరాముడు, శ్రీవారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు. కళ్యాణ వేదిక వద్ద భారీగా తరలివచ్చిన భక్తజన సమూహం మధ్య జై శ్రీరామ్ నినాదాలు మార్మోగగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఒకే ఒక రాజధాని... అమరావతికి ఇక తిరుగులేదు

(మొదటిపేజీ తరువాయి)

నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ, "గత ప్రభుత్వ పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయాయి. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. రైతుల త్యాగానికి దక్కిన గౌరవం ఇది. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయి. అమరావతి ఇక అజేయం.. అజరామరం" అని అన్నారు. రాజధానిని ప్రపంచపటంలో నిలిపేలా విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని రాజకీయ పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధిలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాజధానిగా 'మావిగన్'!

(మొదటిపేజీ తరువాయి)

ఈ హైవేకు అటుఇటూ క్యాపిటల్ కారిడార్‌గా ప్రకటిస్తే మంచి గ్రోత్ ఇంజిన్ తయారవుతుందని ప్రభుత్వానికి సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో అమరావతి అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున కుంభకోణం జరుగుతోందని, ఒకేచోట రెండు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించడం అంటే రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు పూర్తిగా అన్యాయం చేయడమేనని అన్నారు. దీనికి బదులుగా తాము సూచించినట్లు చేస్తే తక్కువ మొత్తం ఖర్చు కావడంతో పాటు, స్కామ్‌లు చేయాల్సిన అవసరం కూడా ఉండదని చెప్పారు. గతంలోనూ తాము అమరావతిని వ్యతిరేకించలేదని, ఒకేచోట నిధులు ఖర్చు పెట్టడంవల్ల ఉపయోగం లేదనే చెప్పామని అన్నారు. అందువల్లే అభివృద్ధి చెందిన పోర్టుసిటీ విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించామని అన్నారు. అమరావతిని శాసన రాజధానిగా కర్నూలును న్యాయరాజధానిగా కొనసాగిస్తామని చెప్పామని తెలిపారు. తనకు ప్రాంతీయ విబేధాలు ఉంటే రాజధానిని రాయలసీమలో పెట్టేవాడినని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి వరకూ ఉన్న టెండర్లను రద్దుచేసిందని, మరలా పాత కంపెనీలకే పనులు అప్పగించిందని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద కుంభకోణానికి అమరావతి వేదికవుతోందని చెప్పారు. . సెక్రటేరియట్ 1, 2 టవర్ల నిర్మాణంలో 2018లో రూ.932 కోట్లు కాంట్రాక్టు వ్యయంకాగా ప్రస్తుతం రూ.1423 కోట్లకు పెంచారని, పైగా ఇసుక, జిఎస్‌టి, ఎన్‌ఎసి, ఇతర పన్నులు అన్నీ ఉచితమని, వీటిరూపంలో రూ.275 కోట్లు అంటే మొత్తంగా రూ.1762 కోట్లకు చేరిందని పేర్కొన్నారు.గతంలో ఉన్న కాంట్రాక్టరే ఇప్పుడూ పనులు చేస్తున్నారని, టెండర్ల రద్దుపేరుతో అంచనాలు పెంచి వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. అలాగే 3,4 టవర్లు, జిఎడి టవర్ల ఖర్చును కూడా భారీగా పెంచారన్నారు. అన్నీ ఉచితంగా ఇచ్చినా చదరపు అడుగు రూ.11 వేల నుండి రూ.14 వేలు ఖర్చవుతోందని తెలిపారు. తెలంగాణా సెక్రటేరియట్ రూ.615 కోట్లు, పార్లమెంటు భవనం రూ.970కోట్లతో కట్టారని, ఎపిలో అసెంబ్లీ కోసం రూ.1449 కోట్లు, హైకోర్టు కోసం రూ.1480 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కొండవీటివాగు వద్ద ఫ్లైఓవర్ కోసం కిలోమీటర్లుకు రూ.170 కోట్లు ఖర్చు పెడుతున్నారని అన్నారు. అమరావతిలో ఆరులైన్ల రోడ్డుకు కిలోమీటరుకు రూ.53 కోట్లు పెడుతున్నారని, జాతీయ రహదారి విభాగమే కిలోమీటరుకు రూ.25 కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. అయితే రెండు లక్షల కోట్లు ఖర్చు చేయలేని చంద్రబాబునాయుడు దాన్నుండి బయటపడేందుకు అసెంబ్లీ తీర్మానం పేరుతో డైవర్షన్ చేస్తున్నారని అన్నారు. అమరావతి సెల్ఫ్‌ఫైనాన్స్ ప్రాజెక్టు అని చెబుతూ రూ.47 వేల కోట్లు ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. సెల్ఫ్ ఫైనాన్స్ పక్కకుపోయి అప్పులు మాత్రమే మిగిలాయని, ఈ దోపిడీకి సంబంధించిన అంశాలన్నీ త్వరలోనే బయటకు వస్తాయని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత వీటిపై విచారణ చేయిస్తామని, బాధ్యులను శిక్షిస్తామని, అన్నీ ప్రజల ముందు పెడతామని అన్నారు. రాష్ట్ర రాజధానులకు ఇప్పటి వరకూ ఎక్కడా కేంద్రం చట్టబద్ధత ఇవ్వలేదని, ఇప్పుడు అసెంబ్లీలో తీర్మానం చేస్తే ఇదే అసెంబ్లీలో మరలా తీర్మానం చేయలేమా అని అన్నారు.గతంలోనే రాజధాని కేంద్రం పరిధిలోలేదని రాష్ట్ర హైకోర్టుకు కేంద్రం వివరణ కూడా ఇచ్చిందని జగన్ తెలిపారు.

# ఆర్థిక సంక్షోభంలో దక్షిణాసియా

(మొదటిపేజీ తరువాయి)

2.1 కోట్ల మందికిపైగా దక్షిణాసియా ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఇరాన్ ప్రతీకార చర్యల వల్ల ఇప్పటివరకు మరణించిన వారిలో కనీసం 10మంది వివిధ దక్షిణాసియా దేశాలకు చెందినవారే. హింస, అస్థిరత కారణంగా చాలా మంది తమ ఇండ్లకు తిరిగి చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇదే జరిగితే దక్షిణాసియా దేశాలలోని లక్షలాది మంది జీవితాలను అస్తవ్యస్తం చేస్తోంది. ఎందుకంటే, ఈ కుటుంబాలలో చాలా వాటికి పర్షియన్ గల్ఫ్‌లోని ఉద్యోగాలే ఏకైక ఆదాయ వనరు. వలసదారులపై ప్రభావంతో పాటు, హోర్ముజ్ జలసంధిని మూసివేయడానికి ఇరాన్ అనుసరిస్తున్న ఒత్తిడి వ్యూహం, ఈ రెండు ప్రాంతాల మధ్య ఇంధనం , ఇతర వస్తువుల వాణిజ్యాన్ని కూడా దెబ్బతీసింది. దీనివల్ల దక్షిణాసియాలో గ్యాస్, పెట్రోల్, డీజిల్‌కు తీవ్ర కొరత ఏర్పడింది. దీంతో ఇప్పటికే ధరలు పెరగడం, ఈ వినియోగ నియంత్రణకు అనేక దేశాలు పని గంటలను తగ్గించడం, పాఠశాలలను మూసివేయడం వంటి అత్యవసర చర్యలను తీసుకోవలసి వచ్చింది. ఆ చర్యలు దేశీయ జీవితాన్ని, పారిశ్రామిక ఉత్పత్తిని మరింతగా దెబ్బతీస్తున్నాయి. దక్షిణాసియాలో సాధారణంగా ఇంధనానికి డిమాండ్ పెరిగే వేసవి కాలంలోనే ఇంధన సంక్షోభం తలెత్తింది. ఈ ప్రాంతంలోని దేశాలన్నీ చమురు, గ్యాస్ వంటి తమ ప్రాథమిక ఇంధన వనరుల దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉన్నాయి. అంతేకాక ఈ యుద్ధం వల్ల ఈ ప్రాంతానికి కీలకమైన ఎరువుల సరఫరాకు, అలాగే దక్షిణాసియా దేశాల నుంచి పశ్చిమాసియాకు జరిగే వివిధ వస్తువుల ఎగుమతికి కూడా అంతరాయం ఏర్పడి, ఆర్థిక కార్యకలాపాలు మరింతగా దెబ్బతింటాయని అంచనా వేస్తున్నారు.

**వివిధ పొదుపు, అత్యవసర చర్యలను పరిశీలిస్తున్న బంగ్లాదేశ్ ప్రభుత్వం**

ఇంధన కొరతను ఎదుర్కోనేందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం వివిధ పొదుపు, అత్యవసర చర్యలను పరిశీలిస్తోందని 'ది డైలీ స్టార్' ఇటీవల నివేదించింది. ఈ ప్రతిపాదిత చర్యలలో పాఠశాలలను మూసివేయడం, తరగతులను ఆన్‌లైన్‌లో నిర్వహించడం, వారంలో అదనపు సెలవులను చేర్చడం , ఇంటి నుంచే పని చేసే అవకాశాలను కల్పించడం వంటివి చేస్తోంది. అంతేకాక ప్రభుత్వ కార్యాలయాలలో విద్యుత్ వినియోగంపై బంగ్లాదేశ్ ఇప్పటికే ఆంక్షలు విధించింది.

**పాకిస్తాన్‌లో రూ.332కు చేరిన లీటర్ ఇంధన ధర**

ఇంధన సరఫరా కొరత కారణంగా పాకిస్తానీలు ఇప్పటికే ఇంధన ఉత్పత్తుల ధరలలో తీవ్ర పెరుగుదలను ఎదుర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో మరింత అధిక ధరలను ఎదుర్కోవలసి వస్తుందని అంచనా వేస్తున్నారు. పాకిస్తాన్‌లో లీటరు ఇంధన ధర రూ.332 పాకిస్తానీ కరెన్సీ (1.20 డాలర్లు)చేరింది. ఈ దేశంలో వచ్చే నెల నుంచి ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) లభ్యత దాదాపుగా సున్నాకి పడిపోతుందని పాకిస్తానీ అధికారులు తెలిపారు. దేశంలోని మొత్తం విద్యుత్‌లో దాదాపు 20 శాతం ఉత్పత్తి చేయడానికి ఎల్ఎన్‌జీని ఉపయోగిస్తారు. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుంచి దిగుమతుల ద్వారానే తమ ఇంధన అవసరాలలో 90 శాతంపైగా ఆధారపడుతారు. దీంతో మార్చి ఆరంభంలోనే అత్యవసర చర్యలను అమలు చేసిన ప్రభుత్వాలలో పాకిస్తాన్ ప్రభుత్వం ఒకటి. అలాగే వినియోగాన్ని అరికట్టేందుకు పాఠశాలలు, కళాశాలలను మూసివేయడంతో పాటు, ఇంధన పంపిణీకి కోటా విధానాన్ని అమలు చేస్తూ కఠినమైన పొదుపు చర్యలను ప్రకటించింది.

**నిరుద్యోగులుగా మారుతున్న లక్షలాది మంది**

దేశంలోని అనేక పరిశ్రమలు ఇప్పటికే వాణిజ్య గ్యాస్ సరఫరా కొరతతో మూతపడుతున్నాయి, దీనివల్ల కొన్ని పరిశ్రమలు పాక్షికంగా మూతపడటమే కాక లక్షలాది మంది నిరుద్యోగులుగా మారారు. వివిధ నగరాల్లో వీధుల్లో ఆహార, పానీయ విక్రయాలపై ఎక్కువగా ఆధారపడి జీవించే లక్షలాది మంది ప్రజలు, వంట గ్యాస్ కొరత కారణంగా తమ వ్యాపా రాలను మూసివేయడమో లేదా కట్టెలు సమకూర్చుకోవడమో చేయాల్సి వస్తోంది.

**క్లిష్ట పరిస్థితిలో నేపాల్**

యుద్ధం కారణంగా నేపాల్ కూడా వంటగ్యాస్, నూనె కొరతను ఎదుర్కొంటోంది. ఇక ఉద్యోగాల కోసం పశ్చిమాసియాకు వెళ్లాలనుకుంటున్న వేలాది మంది నేపాలీ పౌరులు వెళ్లలేకపోతున్నారు. అదే సమయంలో ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్నవారు సురక్షితంగా స్వదేశానికి తిరిగి రావాలా వద్దా అనే క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ యుద్ధం, ఈ వలసదారుల ఆర్థిక అవకాశాలకు, అలాగే స్వదేశంలో వారిపై ఆధారపడిన లక్షలాది మంది ఇతరుల అవకాశాలకు ముప్పు తెచ్చిపెట్టింది.

**ఇంధన కొరత తగ్గించేందుకు శ్రీలంకలో అదనపు సెలవు**

దిగుమతులపై అధికంగా ఆధారపడటం, తగినంత నిల్వ సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇంధన రేషనింగ్‌ను ప్రవేశపెట్టిన తొలి దేశాలలో శ్రీలంక ఒకటి. యుద్ధ ప్రభావంతో ఇప్పటికే ఇంధన ధరలు 33 శాతం పెరిగాయి. దీనికితోడు ఇతర నిత్యావసర వస్తువుల ధరలూ పెరిగాయి. కీలకమైన సముద్ర వాణిజ్య మార్గంలో ఉన్న శ్రీలంక, తన ఓడరేవులలో రద్దీని, ఆలస్యాలను, అలాగే కొన్ని ఎగుమతులు రద్దు కావడాన్ని కూడా ఎదుర్కొంటోంది. ఈ ఇంధన ఉత్పత్తుల కొరతను తగ్గించడానికి, ప్రభుత్వం ఇప్పుడు వారంలో ఒకరోజు బుధవారాన్ని అదనపు సెలవుగా ప్రకటించింది. యుద్ధం ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఇలాంటి చర్యలను మరిన్నింటినీ పరిశీలిస్తోంది.

# అమరావతికి లోక్‌సభ ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ సవరణ చట్టం పేరుతో ఈ బిల్లును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరారు లోక్‌సభలో ప్రవేశపెట్టారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బిల్లుపై చర్చను ప్రారంభించారు. వైసిపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపిలు పాల్గొన్నారు. బిల్లుపై చర్చ అనంతరం మూజువాణి ఓటుతో సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. గురువారం నాడు అమరావతి బిల్లు రాజ్యసభ ముందుకు రానుంది.

**ఇప్పటికీ పెండింగ్‌లోనే ప్రత్యేకహోదా : ఠాకూర్**

కాంగ్రెస్ ఎంపి మాణిక్కం ఠాకూర్ చర్చను ప్రారంభిస్తూ అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్ మద్దతు ఉంటుందన్నారు. పునర్విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు చేయాలని కోరారు. అమరావతి కేవలం రాజధాని కాదని, కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష అని అన్నారు. ఏపికి ప్రత్యేక హోదా ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉందన్నారు. ప్రత్యేక హోదాపై పార్లమెంట్ సాక్షిగా నాటి ప్రధాని హామీ ఇచ్చారని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ కలిపి హామీ ఇచ్చాయని గుర్తు చేశారు. అమరావతి నిర్మా ణానికి కేంద్రం పూర్తి సహకారం ఇవ్వాలన్నారు. రాష్ట్రా నికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని అన్నారు.

**రూపాయి ఖర్చు లేదు : పెమ్మసాని చంద్రశేఖర్**

అమరావతికి రూపాయి ఖర్చు లేకుండా వేల ఎకరాలు వచ్చాయని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అమరావతి అంటే తనకు ఎమోషన్ అని, అందుకే తెలుగులో మాట్లాడతున్నాని అన్నారు. బిల్లుపై మాట్లాడటం అమరావతి బిడ్డగా గర్విస్తున్నట్లు అన్నారు. అమరావతి రైతులకు, మహిళలకు అభినందనలు తెలియజేశారు. రూపాయి ఖర్చు లేకుండా వేల ఎకరాలు అమరావతి కోసం సమీకరించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబుపై ప్రజలు పెట్టుకున్న నమ్మకమే అమరావతి అని వెల్లడించారు.

**రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారు? : మిథున్‌రెడ్డి**

రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారు ? అని వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుత స్థితిలో బిల్లుకు తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. రాజధాని నిర్ణయం రాష్ట్ర ఇష్టమని, గతంలో హైకోర్టుకు కేంద్రం అఫిడవిట్ ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర సభ్యులు ప్రత్యేక హోదా, పోలవరం నిధులపై మాట్లాడితే బాగుండేదని పేర్కొన్నారు. ఇప్పటివరకు అమరావతి రైతులకు ప్లాట్లు ఇవ్వలేదని విమర్శించారు. మోసపోయామని ఆవేదనతో ఒక రైతు మంత్రి ఉన్న మీటింగ్లోనే కుప్పకూలిపో యాయి, చనిపోయారని గుర్తుచేశారు. 'అమరావతిపై కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.5 వేల కోట్లే ఖర్చు చేసింది. రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో బిల్లులో పెట్టాలి. రాజధాని కోసం వేల ఎకరాలు తీసు కోవాల్సిన అవసరం ఏముంది?. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు?. 50 వేల ఎకరాలు ఉండగా, మరో 50 వేల ఎకరాలు కావా లం టున్నారు. అదనపు భూసేకరణ ఎందుకు?. రాజ ధాని విషయంలో చంద్రబాబుకు స్పష్టత లేదు' అని అన్నారు.

**అమరావతే ఏకైక రాజధాని: బాలశౌరి**

అమరావతే ఏకైక రాజధాని అని జనసేన ఎంపి బాలశౌరి అన్నారు. అందుకే ఈ బిల్లుకి మద్దతు తెలుపు తున్నామన్నారు. రాజధాని విషయంలో గత ప్రభుత్వం చాలా ఇబ్బందులను సృష్టించిందని ఆరోపించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చామని, ప్రజలంతా దాన్ని నమ్మి, తమకు ఓట్లు వేశారని చెప్పారు. ప్రజల మద్దతు ఉన్న అమరావతిని రాజధానిగా ఉంచాలని అన్నారు.

# ఎల్డీఎఫ్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టే...

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను కేరళంలోకి రానీయకుండా లక్ష్మణ రేఖ గీసింది యూడీఎఫ్‌య్యేనని అన్నారు. ఆ రాష్ట్రంలో జాతీయ రహదారులు సహా పలు అభివృద్ధి పనులు నిలిచిపోయినా ముఖ్యమంత్రి పినరయి విజయన్ నోరుమెదపడం లేదని విమర్శించారు. అందువల్ల బీజేపీ, ఎల్డీఎఫ్‌కు గుణపాఠం చెప్పాలని అక్కడి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోడీ కేరళం భవిష్యత్తును దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బీజేపీ-సీపీఐ(ఎం) మధ్య సైలెంట్ అండర్ స్టాండింగ్ ఉందన్నారు. అందుకే వారిపై ఎలాంటి కేసులు ఉండబోవని విమర్శించారు. దేశంలో ఎవరినైనా బీజేపీ ప్రభుత్వం ఈడీ, సీబీఐతో వేధిస్తుందని..కానీ, విజయన్ సర్కారుపై మాత్రం ఈగ కూడా వాలనీయరని పేర్కొన్నారు. బీజేపీ, ఎల్‌డీఎఫ్ బయటకు పోటీ పడుతున్నట్టు కనిపిం చినా, అది ఉత్తిత్తిదేనని చెప్పారు. కేరళం సమగ్రాభి వృద్ధే యూడీ ఎఫ్ లక్ష్యమన్నారు. విద్యావంతులైన ఎందరో మలయాళీలు స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని.. వారికి స్థానికంగా ఉపాధి కల్పించే పరిశ్రమలు తగిన సంఖ్యలో లేవన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు కేరళం సమగ్రాభివృద్ధికి యూడీఎఫ్ ప్రణాళికలు రచిస్తోందని రేవంత్ రెడ్డి తెలి పారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలు, యువతకు కాంగ్రెస్‌తోనే న్యాయం జరుగుతుందని సీఎం చెప్పారు. హస్తం పార్టీకి ఓటేస్తే పాత కేరళం ఏమిటో మళ్లీ చూపిస్తామని హామీనిచ్చారు. డెవలప్‌మెంట్ విత్ డిగ్నిటీతో ముందుకు వెళుతున్నామని తెలి పారు. శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సామాజిక ప్రగతి, అభివృద్ధి, అక్షరాస్యతలో కేరళం ఎప్పటినుంచో యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో జరిగిన కృషే అందుకు కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా రంగంలో కేరళంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించిన ప్రగతిని ఆయన వివరించారు. దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా కేరళంకు ఉన్న గుర్తింపును ప్రస్తావించారు. విద్యా, అవగాహన, సామాజిక చైతన్యంలో కేరళం దేశానికి అప్పటికీ, ఇప్పటికీ నమూనాగా ఉందని తెలిపారు. గత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కరుణాకరన్, ఊమెన్ చాందీ, ఏకే ఆంటోనీల కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. వారు కేరళంకు సమగ్ర, సమ్మిళిత, సమతుల్య, నిష్కళంక రాజకీయాలను అందించారని పేర్కొన్నారు. కరుణాకరన్ కేరళలో అభివృద్ధికి బాటలు వేశారని, ఊమెన్ చాందీ సంక్షేమం-అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యతనిచ్చారని చెప్పారు. ఏకే ఆంటోనీ నిజాయితీకి నిదర్శనంగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కేరళంకు గౌరవం, నమ్మకం, పరిపాలనా స్థిరత్వం వచ్చాయని అన్నారు. ఆ రాష్ట్రాన్ని 'గాడ్స్ ఓన్ కంట్రీ' గా పిలుస్తారని, అందుకే దేశంతోపాటు, ప్రపంచవ్యాప్తంగా కేరళం ఒక బ్రాండ్‌గా నిలిచిందన్నారు. పర్యాటకం, విద్య, ఆరోగ్యం, సామాజిక పురోగతి- ఇవన్నీ కేరళంను ఒక ప్రత్యేక రాష్ట్రంగా నిలబెట్టాయని ఆయన చెప్పారు. గత 12 ఏండ్లుగా అటు ఢిల్లీలో, ఇటు పదేండ్లుగా కేరళంలో పరిస్థితులను పూర్తిగా దిగజారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ, విజయన్ 'డబుల్ ఫెయిల్యూర్'గా నిలిచారని విమర్శించారు. వారి హయాంలో దేశం, రాష్ట్రం తిరోగమనంలోకి వెళ్లాయని విమర్శించారు. వీరి ఇరువురి సిద్ధాంతాలు వేరయినా... వైఫల్యాలు మాత్రం ఒకేలా ఉన్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగంతో ఇక్కడి యువత ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. సోనియా గాంధీ దత్తత తీసుకున్న తెలంగాణ అభివృద్ధి మార్గంలో పయనిస్తోందని.. కేరళం కూడా అలానే ముందుకు వెళ్లాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆ రాష్ట్ర అభివృద్ధికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వం వహిస్తారని అన్నారు. వారిద్దరూ కేరళం కుటుంబ సభ్యుల్లా మారారని సీఎం తెలిపారు. 'విజయన్ నీ సమయం అయిపోయింది.. వెళ్లిపో...' అంటూ సీఎం ఈ సందర్భంగా మళయాళంలో వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## కేరళలో ఐదు గ్యారంటీలు గట్టెక్కిస్తాయా




ఆరు గ్యారంటీలు ఇచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఇదే తరహా వ్యూహాన్ని కేరళంలోనూ అమలు చేస్తోంది. మలయాళీలకు ఐదు గ్యారంటీలను హస్తం పార్టీ ఆఫర్ చేస్తోంది. తెలంగాణ తరహాలోనే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అయితే అక్కడి బడ్జెట్ పరిమితులు, ప్రజల ఆలోచనా విధానాన్ని దృష్టిలో ఉంచుకొని మిగతా హామీల అమలు విషయంలో హస్తం పార్టీ ఆచితూచి వ్యవహరించింది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా.. ఏప్రిల్ 9న కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్‌కు కొద్ది రోజులే గడువు ఉండటంతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈసారి కేరళంలో బీజేపీ కూడా బలంగా ప్రచారం చేస్తోంది. దీంతో కొన్ని నియోజకవర్గాల్లో త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉంది. అయితే చాలా చోట్ల మాత్రం పోటీ ప్రధానంగా అధికార ఎల్డీఎఫ్, ప్రతిపక్ష కాంగ్రెస్ కూటమి యూడీఎఫ్ మధ్యే ఉండే అవకాశం ఉంటుందని అంచనా. గత పదేళ్లుగా కేరళలో అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్ హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తుండగా.. ఈసారి ఎలాగైనా మలయాళీల మనసు గెలవాలని హస్తం పార్టీ పట్టుదలతో ఉంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ.. ఇప్పుడు మలయాళ గడ్డ మీద పాగా వేయడం కోసం ఐదు గ్యారంటీలను సిద్ధం చేసింది. మహిళలు, యువతను తమవైపు తిప్పుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ హామీలను ఇచ్చింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని కేరళంలోనూ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇప్పటికే కర్ణాటక, తెలంగాణల్లో ఈ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. కాలేజీలకు వెళ్తున్న అమ్మాయిలకు నెలకు రూ.1000 చొప్పున ఆర్థిక సాయం చేస్తామని కేరళంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. తెలంగాణలో ప్రతి మహిళకు నెలకు రూ.2500 చొప్పున ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ హామీ తెలంగాణలో ఇంకా అమలు కాలేదు. దీంతో కేరళంలో ఈ హామీని మార్చారని భావించొచ్చు. కేరళలో ప్రస్తుతం నెలకు రూ.2 వేల చొప్పున పెన్షన్లు ఇస్తుండగా.. దాన్ని రూ. 3 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. తెలంగాణలో ఫించన్లను రూ.4 వేలకు పెంచుతామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అయితే ఈ హామీ కూడా ఇంకా అమలు చేయలేదు. ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమాను అందిస్తామని కేరళ కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ పథకానికి కేరళ మాజీ సీఎం ఉమెన్ చాందీ పేరు పెడతామని ఆ పార్టీ ప్రకటించింది. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కారు ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచిన సంగతి తెలిసిందే. యువత వ్యాపారాలు చేసుకోవడానికి వీలుగా చిన్న వ్యాపారాల కోసం రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని కేరళ కాంగ్రెస్ హామీ ఇచ్చింది. వృద్ధుల సంక్షేమాన్ని పర్యవేక్షించడం కోసం ప్రత్యేకమైన మంత్రిని నియమిస్తామని కేరళ కాంగ్రెస్ ప్రకటించింది. రబ్బరు సాగు చేసే రైతులను ఆకట్టుకోవడం కోసం కిలో రబ్బరుకు రూ.250 చెల్లిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని ఎకరానికి ఏడాదికి రూ.10 వేల నుంచి రూ.16 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల ముంగిట హామీ ఇచ్చింది. అలాగే వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, వరికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని హస్తం పార్టీ హామీ ఇచ్చింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడి సాయం 'రైతు భరోసా'ను ఎకరానికి రూ.12 వేలకు మాత్రమే పెంచింది. రూ.2 లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ హామీని దాదాపుగా నెరవేర్చింది. ఇందిరమ్మ ఇండ్లు పేరిట సొంత స్థలం ఉన్న పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని, గృహ జ్యోతి కింద ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలంగాణ ఎన్నికల ముంగిట హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ హామీలను అమలు చేస్తోంది. అలాగే పేద కుటుంబాలకు రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలంగాణలో హస్తం పార్టీ హామీ ఇచ్చింది. యువ వికాసం కింద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం రూ.5 లక్షల వరకు సాయం చేస్తామని.. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. మహిళలను ఆకట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఇచ్చింది. రైతుల కోసం తెలంగాణలో పెట్టుబడి సాయాన్ని భారీగా పెంచుతామని హామీ ఇచ్చింది. కానీ ఆ స్థాయిలో పెంచలేకపోయింది. అలాగే తెలంగాణలో మహిళలందరికీ రూ.2500 చొప్పున ప్రతినెలా ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ.. ఇంకా అమలు కాలేదు. దీంతో కేరళంలో కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున సాయం చేస్తామని హామీ ఇచ్చింది. ఆరోగ్య బీమా విషయంలో మాత్రం తెలంగాణ కంటే మెరుగ్గా కేరళంలో హామీ ఇచ్చింది. తెలంగాణకు వచ్చే ఆదాయం ఎక్కువ, ఇక్కడి బడ్జెట్ ఎక్కువ. సంక్షేమ పథకాలకు ఇక్కడ ప్రాధాన్యం ఎక్కువ. దీంతో సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణలో కాంగ్రెస్ హామీలు ఇచ్చింది. 2026-27 తెలంగాణ బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకే రూ.50 వేల కోట్లకుపైగా కేటాయించింది. కానీ కేరళం విషయానికి వస్తే.. ఆ రాష్ట్ర ఆదాయం తెలంగాణతో పోలిస్తే తక్కువ. అక్కడి ప్రజలు బాగా చదువుకున్నవారు. ఇప్పుడు అక్కడున్న ఉచిత పథకాలు కూడా తెలంగాణ స్థాయిలో లేవు. దీంతో అక్కడి పరిస్థితులకు తగ్గట్టుగా, మలయాళీలను ఆకట్టుకునేలా హామీలు ఇచ్చింది. తెలంగాణలో లాగే కేరళంలోనూ మహిళలు, యువతను తమవైపు తిప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నం ఎంత మేర సక్సెస్ అవుతుందనేది మరి కొద్ది రోజుల్లోనే తేలనుంది.

# అడకత్తెరలో పోక చెక్కలా అమెరికా


**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేస్తోందని ఆరోపిస్తూ డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధం ప్రకటించాడు. కానీ ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌ను కూలదోయడం అమెరికా దీర్ఘకాలిక లక్ష్యం. వివిధ జాతి, మత వర్గాలను రెచ్చగొట్టి, అంతర్గత అస్థిరత సృష్టించాలని వాషింగ్టన్ ఎత్తులు వేసింది. కానీ, ఆ ప్రణాళికలు వికటించి, అమెరికా తాను సృష్టించిన సంక్షోభంలో తానే చిక్కుకుపోయింది. ఇప్పుడు ముందుకు సాగలేక.. వెనక్కి రాకపోలేక నానా తంటాలు పడుతోంది. ఇరాన్ జనాభాలో సుమారు 10 శాతం ఉండే కుర్దులు, ఇస్లామిక్ పాలనకు వ్యతిరేకంగా దశాబ్దాలుగా పోరాడుతున్నారు. సిరియాలో ఐఎస్ఐఎస్‌ను ఎదుర్కొనేందుకు అమెరికా సైన్యమే వీరికి శిక్షణ ఇచ్చింది. ఆ అనుభవంతో కుర్దిష్ పెష్మెర్గా (మృత్యుదళం) ఇరాన్ సరిహద్దులు దాటి భూతల యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉంది. తుర్కియే, ఇరాన్ మధ్య నలిగిపోయిన కుర్దులు, ఈ దాడుల్లో పాల్గొంటే తమకు భారీ ప్రతిఫలం దక్కుతుందని ఆశించింది. కుర్దిష్ గ్రూపులు ఇరాన్‌పై పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇరాక్‌లో ఉన్న కుర్దిష్ దళాలు ఇరాన్‌లోకి చొరబడేందుకు ఆయుధ విభాగాలను సిద్ధం చేస్తున్నాయి. పాకిస్తాన్‌పై దీర్ఘకాలిక పోరాటం చేస్తున్న బలూచ్‌లను కూడా అమెరికా వాడుకోవాలని చూస్తోంది. గతంలో 'సీపెక్' ప్రాజెక్టును వ్యతిరేకించి, చైనా ఇంజినీర్లపై దాడులు చేసిన బలూచ్‌లు, అమెరికా మద్దతును ఆశిస్తున్నారు. కానీ, బలూచ్‌లకు హామీ ఇస్తే పాకిస్తాన్‌ను దూరం చేసుకోవాల్సి వస్తుంది. ఇజ్రాయెల్‌కు



మాత్రం ఈ సమస్య లేదు, అయితే భూతల యుద్ధం ప్రారంభమైతే మొత్తం ప్రాంతం గందరగోళానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఇరాన్ విషయంలో అమెరికా ప్రాథమికంగా భావించిన దానికి విరుద్ధంగా పరిస్థితులు మారాయి.. సుప్రీంలీడర్ మరణంతో ఇరాన్ విచ్ఛిన్నమవుతుందని, అసంతృప్తితో ఉన్న ప్రజలు వీధుల్లోకి వస్తారని, కుర్దులు, బలూచ్‌లు తిరగబడితే సులభంగా గెలుస్తామని అమెరికా అంచనా వేసింది. కానీ ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. యుద్ధం కారణంగా ప్రజల్లో ఐక్యత పెరిగింది. అంచనాలు తలకిందులు కావడంతో అమెరికా ఇప్పుడు తక్కువ నష్టంతో బయటపడలేని సంకట స్థితిలో ఉంది. యుద్ధానికి ముందు ప్రజాదరణ కోల్పోయిన ఇరాన్ ప్రభుత్వం యుద్ధం మొదలైన తర్వాత జాతీయ భావోద్వేగాన్ని రెచ్చగొట్టి ప్రజల మద్దతును సంపాదించుకుంది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జీసీ) స్థానిక మత కేంద్రాల నుంచి సైనికులను చేర్చుకుంటూ, భూభాగంపై గట్టి పట్టును కొనసాగిస్తోంది. అమెరికా నిఘా నివేదిక కూడా ఇరాన్ ప్రభుత్వం కూలిపోయే పరిస్థితి లేదని నిర్ధారించింది. అమెరికా ఇరాన్‌లో చేస్తున్న పొరపాటు, నాడు అఫ్గానిస్తాన్‌లోనూ చేసింది. అఫ్గాన్‌లో హజారాలను శిక్షణ ఇచ్చి తాలిబన్‌లకు వ్యతిరేకంగా ఉసిగొల్పింది. వాళ్లు 20 ఏళ్లు పరస్పరం దాడులు చేసుకున్నారు. చివరికి అమెరికా వెనుదిరిగి, తాలిబన్‌లతోనే ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు ఇరాన్‌లో అమెరికా పరిస్థితి ఇలాగే కనిపిస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్ తమ సొంత సైన్యాలను పంపించాలనుకున్నా, నిపుణులు దీనిని వ్యూహాత్మకంగా తప్పుడు ఎత్తుగడగా భావిస్తున్నారు. ఇరాన్ సంక్లిష్ట పర్వత, ఎడారి భౌగోళిక పరిస్థితులు, స్థానిక జనాభా మద్దతు లేకపోవడం, ఐఆర్‌జీసీ బలమైన నెట్‌వర్క్ కలిగి ఉండడం, హోర్ముజ్ జలసంధి మూసివేత ముప్పు అమెరికాను భయపెడుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు అమెరికా ముందుకూ కదల్లేక, వెనక్కీ వెళ్లలేని పరిస్థితిలో ఉంది. ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తే, ప్రాంతీయ యుద్ధం తప్పదు. వెనుదిరిగితే, అంతర్జాతీయ ప్రతిష్ట దెబ్బ తింటుంది. ఇప్పటికే ఆయిల్ ధరలు పెరిగి, అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. ఇజ్రాయెల్‌తో వ్యూహాత్మక భేదాలు తలెత్తుతున్నాయి. తప్పుడు అంచనాలపై నిర్మించిన వ్యూహం ఇలా కుప్పకూలింది.

# మళ్లీ వాటర్ వార్...

**హైదరాబాద్, కర్నూలు-సూర్య వాస్తవం:** వాటర్ వార్. ఏపీ, తెలంగాణ మధ్య ఇది తెగని పంచాయితీ. ఒడవని లొల్లి. ప్రతీ ఏడాది ఒకటి రెండుసార్లు అయినా..నీళ్ల రగడ రచ్చ చేయడం కామన్. పైగా శ్రీశైలం డ్యామ్ నీళ్ల వివాదం మాత్రం నెక్స్ట్ లెవల్. రెండు రాష్ట్రాల బార్డర్‌లో ఉన్న శ్రీశైలం డ్యామ్ విషయంలో..ఏదో పేచీ ఉండనే ఉంటుంది. అయితే మీడియా ప్రకటనలు, లేఖలు రాసి నిరసనలు తెలుపుతూ వచ్చిన తెలంగాణ లీడర్లు ఈసారి ఓ అడుగు ముందుకేశారు. ఏకంగా శ్రీశైలం ప్రాజెక్టు మీద ధర్నా చేసేందుకు రెడీ కాగా..ఏపీ సర్కార్ విద్యుత్




ఉత్పత్తిని నిలిపేయడంతో వాటర్ వార్ కాస్త చల్లబడింది. శ్రీశైలం ప్రాజెక్టు వివాదాలకు కేరాఫ్‌గా ఎందుకు మారింది? ఇంత జరుగుతున్న ఐఖీఓః ఎందుకు సైలెంట్‌గా ఉన్నట్లు? ఆంధ్రప్రదేశ్ పర్యాటకంరెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీళ్ల లొల్లి మరోసారి వివాదాన్ని రాజేసింది. కృష్ణా జలాల విషయంలో ఏపీ తీరుపై తెలంగాణ ఎమ్మెల్యేలు కన్నెర్ర చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో వాటర్ డెడ్ స్టోరేజ్ కు పడిపోయినా..ఏపీ విద్యుత్ ఉత్పత్తి చేయడంపై తెలంగాణ లీడర్లు గుర్రుగా ఉన్నారు. ప్రతీసారి కేంద్రానికి, ఐఖీఓఃకి లేఖల ద్వారా ఫిర్యాదు చేసే తెలంగాణ..ఈ సారి కాస్త సీరియస్‌గా రియాక్ట్ అయింది. ఏపీతో అమీతుమీ తేల్చుకునేందుకు ఏకంగా శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర ధర్నా చేసేందుకు రెడీ అయ్యారు నేతలు. లాస్ట్ మినిట్‌లో ఏపీ సర్కార్ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేయడంతో..తెలంగాణ నేతలు ధర్నా ఆలోచనను విరమించుకున్నారు. కృష్ణా జలాల విషయంలో ఏపీ, తెలంగాణ మధ్య ఎప్పటినుంచో వివాదం నడుస్తూనే ఉంది. రాష్ట్ర విభజన నాటి నుంచి వాటర్ వార్ ఇంకో టర్న్ తీసుకుంది. రాష్ట్ర విభజన సందర్భంగా కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు తాత్కాలిక కేటాయింపులు చేశారు. 811 టీఎంసీల నికర జలాలలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చేశారు. 2014లో తాత్కాలిక కేటాయింపులు చేసినా..ఇప్పటికీ అవే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 43 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రాజెక్టు మొత్తం 885 అడుగులు ఉంటే..ప్రస్తుతం 824 అడుగులకు నీటిమట్టం పడిపోయింది. ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజ్‌కు పడిపోయింది. డెడ్ స్టోరేజ్‌కు దగ్గరపడితే.. సమ్మర్‌లో తాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకోవాలని.. ఉమ్మడి రాష్ట్రంలోనే ఒక నిర్ణయం తీసుకుని దాని ప్రకారమే నడుచుకుంటున్నారు. జీవో కాని ఈ కండీషన్‌ను ఖతం పట్టించి..ఏపీ కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. ఎడమగట్టు నుంచి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేసినా..ఏపీ మాత్రం కుడివైపు నుంచి కంటిన్యూ చేస్తోంది. ఇలాగే చేస్తే మునుముందు ఇబ్బందులు తప్పవని..ఉమ్మడి పాలమూరు జిల్లా నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం విద్యుత్‌శాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..ఏపీ ప్రభుత్వ పెద్దలకు ఫోన్ చేసి చెప్పారు. కానీ ఏపీ అలాగే విద్యుత్ ఉత్పత్తి చేయడంతో.. ఉమ్మడి పాలమూరు నేతలు ఆందోళన బాట పట్టాలని డిసైడ్ అయ్యారు. శ్రీశైలం నుంచి ఏపీ అలాగే విద్యుత్ ఉత్పత్తి చేస్తే..కల్వకుర్తి ఆయకట్టుకు నీరు ఆగిపోయే ప్రమాదం ఉంది. యాసంగి పంట చివరి దశకు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు నీరు ఇవ్వకపోతే..రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కనీసం 15 రోజుల పాటు కల్వకుర్తి ఆయకట్టుకు నీరు అందించాలంటే.. ఏపీ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం తరపున చేసిన వినతికి ఏ మాత్రం స్పందించకపోవడంతో.. ఏకంగా శ్రీశైలం ప్రాజెక్టు దగ్గరే ఆందోళన చేయాలని డిసైడ్ అయ్యారు. ఏకంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మేఘారెడ్డి, రాజేశ్ రెడ్డిలు శ్రీశైలం డ్యామ్ మీద ధర్నా చేయాలని నిర్ణయించారు. చివరి నిమిషంలో ఏపీ విద్యుత్ నిలిపేయడంతో ఆందోళనను విరమించుకున్నారు. ఈ పరిస్థితి మరోసారి పునరావృతం అయితే.. డ్యామ్ పైన వంటవార్పు చేస్తామని హెచ్చరించారు. అయితే ఏపీ, తెలంగాణ మధ్య నీళ్ల వివాదం ధర్నాలకు వెళ్తున్నా.. వివాదాలను అదుపు చేయాల్సిన కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు సైలెంట్ గా ఉండటం చర్చనీయాంశంగా మారింది. శ్రీశైలం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజ్ కు పడిపోయినా..ఏపీ విద్యుత్ ఉత్పత్తి చేస్తుంటే ఐఖీఓః చూస్తూ ఉండిపోయిందని తెలంగాణ నేతలు ఫైర్ అవుతున్నారు. అందుకే ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు స్వయంగా రంగంలోకి దిగారు. ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జున సాగర్ విషయంలో కృష్ణా బోర్డు ఇకనైనా నిబంధనలు పాటించేలా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. బోర్డు ఇలాగే మౌనంగా ఉంటే..తమదైన శైలిలో ఆందోళన బాటపడుతామంటూ పాలమూరు జిల్లా నేతలు గట్టి ఇండికేషన్ ఇచ్చారు. ఈ నీళ్ల లొల్లి ఎప్పుడు తెగుతుందో? కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు పంచాయితీని తెంపుతుందో లేదో చూడాలి మరి.

# వైసీపీ కొత్త గేమ్ ప్లాన్

**విజయవాడ -సూర్య వాస్తవం:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు ఒక కొత్త పోరాటం మొదలైంది. అసెంబ్లీలో తగినంత సంఖ్యాబలం లేకపోయినా, అధికార కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తోంది. రాష్ట్ర స్థాయిలో శాసనమండలిని, జాతీయ స్థాయిలో పార్లమెంటును వేదికలుగా చేసుకుని కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడమే ఈ కొత్త గేమ్ ప్లాన్ అసలు ఉద్దేశంగా కనిపిస్తోంది. అసెంబ్లీలో వైసీపీ బలం తక్కువగా ఉండటంతో, సభా కార్యక్రమాలకు దూరంగా ఉంటోంది వైసీపీ. అయితే శాసనమండలిని మాత్రం వదులుకోవడం లేదు. మండలిలో వైసీపీకి మెజారిటీ ఉండటాన్ని పూర్తిస్థాయిలో అనుకూలంగా మార్చుకుంటోంది. ఇటీవల 15 రోజుల పాటు జరిగిన సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రతిరోజూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ముఖ్యంగా తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ నెయ్యి వ్యవహారం, టీటీడీ నిర్ణయాలు, రైతుల సమస్యలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగ భర్తీ వంటి అంశాలపై వైసీపీ గట్టిగా పోరాడింది. లడ్డూ వివాదంపై చర్చ జరగాల్సిందేనని పట్టుబట్టి, వరుసగా వాయిదా తీర్మానాలు ఇచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. చివరకు ప్రభుత్వం పూర్తిస్థాయి చర్చకు సిద్ధం కాకపోయినా, కనీసం స్టేట్‌మెంట్ ఇచ్చేలా చేయగలిగింది. దీన్ని వైసీపీ నేతలు తమ నైతిక విజయంగా చెప్పుకుంటున్నారు. మండలిలో ఉన్న బలాన్ని వాడుకుంటూ అధికార పక్షాన్ని సమాధానం చెప్పాల్సిన పరిస్థితికి నెట్టడంలో వారు సఫలమవుతున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో పార్లమెంట్ వేదికను వైసీపీ వ్యూహాత్మకంగా వాడుకుంటోంది. వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో గళం విప్పుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ దాడులు, శాంతిభద్రతల సమస్యలు, అమరావతి అప్పుల అంశాలను వారు ఢిల్లీ వేదికగా ఎండగడుతున్నారు. ఈ వ్యూహంలో భాగంగానే అనంతపురం జిల్లాకు చెందిన ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు విదేశీ నిధుల వెసులుబాటు





కల్పించడంలో వైసీపీ చేసిన పోరాటం ఫలితాన్ని ఇచ్చిందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి తిరిగి అనుమతులు ఇవ్వడం తమ విజయమేనని వారు ఘంటాపథంగా చెబుతున్నారు. అసెంబ్లీని స్కిప్ చేసినా.. మండలి, పార్లమెంట్ ద్వారా తమ వాయిస్‌ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైసీపీ భావిస్తోంది. ఒకవైపు రాష్ట్రంలో ఎమ్మెల్సీలు, మరోవైపు ఢిల్లీలో ఎంపీలు సమాంతరంగా పోరాటం చేస్తుండటంతో కూటమి సర్కార్ రక్షణలో పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ డ్యూయల్ స్ట్రాటజీ ద్వారా వైసీపీ తన ఉనికిని చాటుకోవడమే కాకుండా, కూటమి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచగలుగుతోంది.

# వీధిదీపాలకు మరమ్మతులు

**- సూర్య వాస్తవం కథనానికి స్పందించిన యంత్రాంగం**

**- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం**





**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణ పరిధిలోని వీధి దీపాల సమస్యలో భాగంగా పార్నపల్లి రోడ్డులో అంధకారం అంటూ సూర్య వాస్తవం పేపర్లో వచ్చినటువంటి కథనానికి అధికార యంత్రాంగం ప్రతిస్పందిస్తూ వీధిదీపాల మరమ్మతులు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్నపల్లె రోడ్డు లోని బిమార్ట్ మొదలుకొని పార్నపల్లె రింగ్ రోడ్డు వరకు వెలుగులు లేని వీధి దీపాలతో ప్రజలు అనేక రోజులుగా ఇబ్బందులు పడుతూ పలువురు ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు అధికారులకు అనేక వినతులను అందించినప్పటికీ స్పందించలేదన్న ప్రజాభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ పత్రికలో ప్రచురితం కాగా స్పందించిన సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించే చర్యల్లో భాగంగా గడచిన మూడు రోజులుగా మరమ్మతులు చేపట్టి అవసరమైన చోట విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ స్పందించిన అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

**- ప్రజా సేవలో ముందుండే ప్రభుత్వం**

**- ప్రజల సంక్షేమమే లక్ష్యం!**




**వేముల – సూర్య వాస్తవం:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ద్వారా పేద, వృద్ధ, దివ్యాంగ, నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం మరోసారి తన ప్రజాహిత పరిపాలనను చాటుకుంది, బుధవారం ఈ కార్యక్రమంలో భాగంగా వేముల గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి, సోదరుడు పేర్ల శేషా రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఇళ్ల వద్దకే సంక్షేమం చేరేలా చేస్తున్న ఈ ప్రభుత్వం నిజంగా పేదల పక్షపాత ప్రభుత్వం అని గ్రామ ప్రజలు అభినందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ విలేజ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యం.సంజీవులు మృతి

**- సంతాపం తెలిపిన శింగనమల వైసీపీ సమన్వయకర్త, మాజీ మంత్రి సాకే శైలజనాథ్**

**శింగనమల – సూర్య వాస్తవం :** సింగనమల మండల పరిధిలోని చిన్నమట్ల గొంది గ్రామానికి చెందిన వైసీపీ విలేజ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యం.సంజీవులు మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వైసీపీ శింగనమల సమన్వయకర్త సాకే శైలజనాథ్ చిన్నమట్ల గొంది గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి సంజీవులు భౌతికకాయానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సాకే శైలజనాథ్ మాట్లాడుతూ సంజీవులు మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని సాకే శైలజనాథ్ కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్ భాస్కర్ రెడ్డి, అప్పేచెర్ల అబ్దుల్, మాజీ సర్పంచ్ శంకరయ్య, రాజు సురేష్ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సంజీవులు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## చంద్రబాబు ప్రభుత్వం పేదల ప్రాణాలతో

# చెలగాటమాడడం దురదృష్టకరం

**- కూటమిపాలనలో ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మారడం శోచనీయం**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**

**వేంపల్లె – సూర్య వాస్తవం:**

చంద్రబాబు ప్రభుత్వం పేదల ప్రాణాలతో చెలగాటమాడడం దురదృష్టక రమని, చంద్రబాబు పాలనలో ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మారిందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పేదలకు సైతం కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్య సేవలు ఉచితంగా అందించాలన్న బృహత్తర లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2007 ఏప్రిల్ 1న నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించారని తులసి రెడ్డి గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా కొన్ని లక్షల మంది పునర్జన్మ ఎత్తారు. చావు అంచులకు పోయి ప్రాణాలతో తిరిగివచ్చారు. ఇది నిజమైన సంజీవని పథకం అన్నారు. దురదృష్టవశాత్తు వైకాపా, కూటమి పాలనలో ఈ పథకం నిర్వీర్యమైందని,



అనారోగ్యశ్రీగా మారిందని తులసి రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద 2300 నెట్వర్క్ హాస్పిటల్స్ ఉన్నాయి . కూటమి 22 నెలల పాలనా కాలములో నెట్వర్క్ హాస్పిటల్స్ మూడుసార్లు సమ్మె బాట పట్టడం శోచనీయం.దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడమే ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకం కింద నెట్వర్క్ హాస్పిటల్స్ కు రాష్ట్ర ప్రభుత్వం 3000 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాలి.అవి చెల్లించని కారణంగా నెట్వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యాలు డాక్టర్లకు, నర్సులకు,మిగతా సిబ్బందికి జీతాలు ఇవ్వలేకపోతున్నారు. మందులు కొనుగోలు చేయలేకపోతున్నారు. కరెంటు చార్జీలు కట్టలేక పోతున్నారు. ఆస్పత్రి నిర్వహణ భారమైంది. దీనికి తోడు వివిధ చికిత్స ప్యాకేజీల ధరలు ఐదు సంవత్సరాలుగా పెంచలేదు. అందువలన ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వహించలేమని ఈరోజు నుంచి నెట్వర్క్ హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీని బంద్ చేశాయి చంద్రబాబు ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా ఉంది.

ఆరోగ్యశ్రీ సేవలు అందక కొంతమంది చనిపోయే ప్రమాదం ఉంది.ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్పెషలిస్ట్ హాస్పిటల్స్ అసోసియేషన్ అనగా ఆశా సభ్యులతో మాట్లాడి పెండింగ్ బకాయిలు రూ. 3000 కోట్లు చెల్లించి, చికిత్స ప్యాకేజీ ధరలు 30 శాతం పెంచి వెంటనే ఆరోగ్యశ్రీ సేవలు పునరుద్ధరించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# పీవీసీ ధరలు పైపైకి

**-క్రూడాయిల్ కొరతతో తగ్గిన ముడిపదార్థాల ఉత్పత్తి.....**

**- భవన నిర్మాణ పనుల నిలుపుదల.....**

**- ప్లంబర్లకు ఉపాధి కరువు.....**

**వేముల – సూర్య వాస్తవం:** యుద్ధం వల్ల క్రూడాయిల్, ఎల్పీజీ సరఫరా తగ్గడంతో సగటు వినియోగ దారులంతా ఇబ్బంది పడుతున్నారు. వంట గ్యాస్ లభించక చాలామంది సతమవుతున్నారు. ఇదే ముడిసరుకులు ఉపయోగించుకొని నడిచే కొన్ని పరిశ్రమలకు కూడా ఇబ్బందులు మొదలయ్యాయి. ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. దాంతో మార్కెట్లో వాటి ధరలు పెరిగిపోతున్నాయి. ఆ జాబితాలో పీవీసీ పైపులు, సిరామిక్ ఉత్పత్తులు ఉన్నాయి. వీటిని నిర్మాణ రంగంలో పెద్దఎత్తున ఉపయోగిస్తున్నారు. గృహ నిర్మాణంలో నీటి పారుదల వ్యవస్థకు, విద్యుత్ వైర్లను రన్ చేయడానికి ఉపయోగించే పైపులు పోలివినైల్ క్లోరైడ్ (పీవీసీ)తో తయారైనవే. క్రూడాయిల్ నుంచి ఉప ఉత్పత్తులుగా వచ్చే నాఫ్తా, ఇథలీన్తో ఈ పీవీసీ ఉత్పత్తులు తయారవుతాయి. ఈ రెండూ క్రూడాయిల్, నేచురల్ గ్యాస్ ధరలతో సమానంగా ఉన్నాయి. అమెరికా/ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం వల్ల హార్ముజ్ జలసంధి నుంచి భారతదేశానికి వచ్చే క్రూడాయిల్ నౌకల సంఖ్య బాగా తగ్గిపోయింది. దాంతో ఆయిల్ రిఫైనరీల నుంచి నాఫ్తా, ఇథలీన్ బాగా తక్కువగా వస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలో పీవీసీ ఉత్పత్తులు



గణనీయంగా పడిపోయాయి. మార్కెట్లో వాటి ధరలు పెరిగిపోయాయి. రెండు వారాల నుంచి వీటి ధరలు 15 శాతం నుంచి 30 శాతం పెంచేశారు. డీలర్ల వద్ద నిల్వలు కూడా తగ్గిపోయాయి. దాంతో మార్కెట్లో కొన్ని రకాల పీవీసీ పైపులు దొరకడం లేదు. మరోవైపు సిరామిక్తో తయారయ్యే టైల్స్, కమోడ్లు, వాష్ బేసిన్ల ధరలు కూడా 20 శాతం పెరిగిపోయాయి. సిరామిక్ పరిశ్రమ ఇంధనాలతో నడుస్తుంది. వివిధ రకాల సున్నాలను అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల వేడి చేయాల్సి ఉంటుంది. ఇందుకు నేచురల్ గ్యాస్ వినియోగిస్తున్నారు. దేశీయ అవసరాలకు వినియోగించే సిరామిక్ ఉత్పత్తుల్లో 90 శాతం గుజరాత్లోనే తయారవుతున్నాయి. యుద్ధం వల్ల వాటికి కూడా గ్యాస్ సరఫరా 50 శాతం ఆగిపోయింది. ఆ మేరకు ఆయా కంపెనీలు ఉత్పత్తులు తగ్గించుకున్నాయి. దాంతో మార్కెట్లో వాష్ బేసిన్లు, కమోడ్లు, టైల్స్ ధరలు భారీగా పెరిగాయి. అన్ బ్రాండెడ్ కమోడ్ ధర రూ.700 ఉండగా, ఇప్పుడు రూ.850కి అమ్ముతున్నారు. పారీవేర్ కమోడ్ ధర రూ.3,700 నుంచి రూ.4,200కి చేరింది. వాష్ బేసిన్ల ధరలు రూ.900 నుంచి రూ.1,200కు చేరాయి. ఇవన్నీ బేసిక్ మోడళ్ల ధరలు. ఇంకా వాటిలో హై క్వాలిటీ, కంపెనీలను బట్టి రేట్లు మారిపోతున్నాయి.ఫ్లష్ ట్యాంకులు, పీవీసీ వాటర్ ట్యాంకుల ధరలు కూడా పెరిగిపోయాయి. ఆకస్మికంగా ఖర్చులు పెరిగిపోవడంతో బిల్డర్లు ప్లంబింగ్ పనులన్నీ ఆపేశారు. దాంతో వ్యాపారాలు పడిపోయాయి. వేలాది మంది ప్లంబర్లకు ఉపాధి కరవైంది.

# ముసల్ రెడ్డిగారి పల్లె నీటి కష్టాలకు పరిష్కారం

**- నేటి నుంచే నీటిని విడుదల చేస్తాం**

**- అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి హామీ**



**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల టీడీపీ కార్యాలయంలో బుధవారం వేంపల్లె టీడీపీ ఇన్చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ని, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ని వేంపల్లె మండలంలోని ముసల్ రెడ్డి గారి పల్లె గ్రామానికి చెందిన పలువురు కూటమి నాయకులు మరియు గ్రామప్రజలుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న తీవ్రమైన సాగు మరియు తాగునీటి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. నీటి కొరత కారణంగా పడుతున్న ఇబ్బందులను వివరించి, తక్షణమే తమ గ్రామానికి నీటిని విడుదల చేయాలని విన్నవించారు. గ్రామస్తుల విన్నపంపై అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకున్నామని తెలుపుతూ, సమస్య పరిష్కారం కోసం నేటి నుంచే నీటిని విడుదల చేసేలా కృషి చేస్తామని వారికి గట్టి హామీ ఇచ్చారు. తమ విన్నపాన్ని ఆలకించి, తక్షణమే స్పందించి పరిష్కారం చూపుతామని మాట ఇచ్చినందుకు గాను గ్రామ ప్రజలు, కూటమి నాయకులు రఘునాథరెడ్డికి, మారెడ్డి జోగిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పిఎండిఎస్ వేయడం వల్ల భూమి సారవంతం

**వేంపల్లె – సూర్య వాస్తవం:** పిఎండిఎస్ వేయడం వలన భూమికి నేరుగా పోషకాలు అందడమే కాకుండా సారవంతంగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనాథ్ రెడ్డి, ప్రతాప్ పేర్కొన్నారు. బుధవారం వేంపల్లిలోని ఆర్బికే కేంద్రం–5 లో గ్రామ స్థాయి సిబ్బందికి అవగాహన సదస్సును నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఋతుపవనాలు రాకముందే భూసారానికై వాడేటటువంటి ఏకైక పద్ధతి ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పి ఎమ్ డి ఎస్) పద్ధతి అన్నారు. ఈ పద్ధతిలో 30 రకాల విత్తనాలతో ఒక ఎకరాకు 20 నుంచి 25 కేజీలు చెప్పున విత్తనాలు వేయాల న్నారు. పంట వేసే 50 రోజులు ముందుగా పీఎండీఎస్ ను వేసి 35 నుంచి 45 రోజులు మధ్యకాలంలో కరుకైన ఆకు, బాగా పూతతో ఉన్న సమయంలో కలయదున్ని బాగా కుళ్ళిన తర్వాత ప్రధాన పంట వేసుకోవాలని తెలిపారు. ఇలా వేసుకోవడం వలన భూమి సారవంతంగా ఆరోగ్య వంతంగా ఉంటుందని రైతులకు తెలియజేశారు. ప్రతి రైతు ఈ పద్ధతిని అవలంబించాలని సూచించారు. మండలంలోని ప్రతి ఆర్.బి.కెలో జిల్లా మార్కెటింగ్ టీం సహకారంతో సేకరించి 1790 కేజీల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచామని చెప్పారు. కిట్టు విలువ కేవలం 900 రూపాయలు మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంటి ప్రతాప్, యూనిట్ ఇంచార్జ్, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు మరింత సేవలు అందించే లక్ష్యంతో పోలీస్ సేవలు

## - జిల్లా ఎస్పీ సతీష్ కుమార్




**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం :** జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే లక్ష్యంగా పోలీస్ శాఖ ముందుకు వెళ్తోందని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా కదిరి రూరల్ యూపీఎస్ పోలీసు స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. సిఎస్ ఆర్ ఫండింగ్ , పోలీస్ వెల్ఫేర్ ఫండ్, దాతల సహకారంతో దాదాపు 25 .లక్షల రూపాయలు వెచ్చించి కదిరి రూరల్ పోలీసు స్టేషన్ ను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ...నూతన పోలీసు స్టేషన్ మాదిరి రూరల్ పోలీస్ స్టేషన్ను తీర్చిది ద్దేందుకు కృషిచేసిన ఎస్డిపిఓ శివన్నారాయణ, సిఐ నిరంజన్ రెడ్డి, సహకారం అందించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఇతర పోలీసులను ఎస్పీ అభినందించారు. కదిరి రూరల్ పోలీస్ స్టేషన్ మూలన చిన్న గదుల్లో స్టేషన్ నిర్వహణ జరిగేదని ప్రస్తుతం విశాలవంతంగా స్టేషన్ను తీర్చిదిద్దడం సంతోషంగా ఉందన్నారు. ఈ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 పంచాయతీలు 75 గ్రామాలు ఉన్నాయని ప్రజలు నిత్యం ఏదో ఒక పని మీద ఇక్కడికి వస్తుంటారని అందుకోసమే స్టేషన్ ని నూతన పోలీస్ స్టేషన్గా మరింత పునరుద్దించడం జరిగిందన్నారు. స్టేషన్కు వచ్చే ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఉద్దేశంతో ఈ స్టేషన్ ని మరింత హంగులతో నిర్మించడం జరుగుతుందని, ప్రజలకు నిత్యం పోలీస్ లు అందుబాటులో ఉండి వారి సమస్య పరిష్కరించడమే పోలీసుల ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎమ్మెల్యే కందికుంట



వెంకటప్రసాద్ మాట్లాడుతూ... శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్ బాధ్యతలు తీసుకున్నాక పోలీసు శాఖలో నూతన మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, పోలీసులు నూతన ఉత్సాహంతో పని చేస్తున్నారని కొనియాడారు. పోలీసులకు మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని, ఆ దిశగా శాఖలో స్పష్టమైన మార్పులు తీసుకువచ్చేలా ఎస్పీ లాంటి అధికారి ఉండడం సంతోషకరమన్నారు. పోలీస్ స్టేషన్ ను ఆధునిక హంగులతో తీర్చిదిద్దిన పోలీస్ అధికారులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కదిరి పోలీస్ సబ్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా ఎస్పీ,ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు.

అనంతరం ఈ స్టేషన్ నిర్మాణానికి ముందుండి నడిపించిన డీఎస్పీ శివ నారాయణస్వామి, సిఐ నిరంజన్ రెడ్డి, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీతో పాటు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, డీఎస్పీ శివ నారాయణ స్వామి, ఆర్డిఓ శర్మ, సిఐలు నిరంజన్ రెడ్డి, నారాయణరెడ్డి, నాగేంద్ర, కూటమి నాయకులు,సబ్ డివిజన్లోని ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణానికి బయలుదేరిన భక్త బృందం



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం:** సింహాద్రిపురం భక్త బృందం బుధవారం ఒంటి మిట్ట సీతారామ కళ్యాణం తిలకించేందుకు కొండాపురం రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరారు. భక్త బృందం బయలుదేరి వెళుతుండగా స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్త బృందం బాలకృష్ణ మాట్లాడుతూ సీతారాముల వారి కళ్యాణం జగతికి జాతికి ఆదర్శమని, అంతటి మహనీయుని కళ్యాణం కన్నుల కనువిందుగా తిలకించేందుకు, సింహాద్రిపురం మండలం నుండి భక్త బృందం బయలుదేరి వెళ్లడం జరుగుతుందని, సీతారాముల వారి కళ్యాణం తిలకించి ఆ స్వామివారి అనుగ్రహంతో మళ్లీ తిరిగి ప్రయాణంగా, ఇంటికి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల భక్త బృందం తదితరులు వెళ్లారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు విక్రయాలు చేయాలి



**వేంపల్లె – సూర్య వాస్తవం:** రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులను విక్రయాలు చేసి అందరి మన్ననలను పొందాలని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక గండి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వర్షిత ఎంటర్ ప్రైజెస్ కు చెందిన ఎరువులు, సిమెంట్, కడ్డీల దుకాణాలను జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల, రైతుల అభిమానం పొందేందుకు వ్యాపార రంగం కూడ ఒక్కటి అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలకే ఎదురు చూడకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు వ్యాపార రంగం ఎంచుకోవడం సంతోషకరమని చెప్పారు. ప్రజలకు, రైతులకు నాణ్యమైన వస్తువులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్షిత ఎంటర్ ప్రైజేస్స్ నిర్వహకులు శివారెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ యాడ్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకట నారాయణ రెడ్డి, గంగధర్, ఎంపిటిసి ప్రదీప్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో 'రెవెన్యూ భవన్' ఎస్.ఆర్.శంకరన్ హాల్ ప్రారంభం





**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం:** పుట్టపర్తిలోని రెవెన్యూ భవన్లో నూతనంగా నిర్మించిన ఎస్.ఆర్. శంకరన్ హాల్ను రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి , జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ హాల్ను రెవెన్యూ శాఖ ఉద్యోగుల వినియోగం కోసం అంకితం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ , బి.సి. సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పాల్గొన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, అన్ని రకాల సమీక్షా సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ హాల్ ఎంతో అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, ధర్మవరం ఆర్డీఓ సూర్య నారాయణ రెడ్డి, కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మ,ఏపీ రెవెన్యు సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మైనుద్దీన్, కార్యదర్శి కళ్యాణ్ చక్రవర్తి, ఉపాధ్యక్షుడు చక్రపాణి ,శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు సర్పంచ్లు చేసిన కృషి ఎనలేనిది

## - జడ్పిటిసి తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి



**చక్రాయపేట – సూర్య వాస్తవం:** ఐదు సంవత్సరాల పాటు దిగ్విజయంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషిచేసిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్ల కృషి ఎనలేనిదని జడ్పిటిసి తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి కొనియాడారు. ఏప్రిల్ 2వ తేదీకి వారందరికీ పదవీ కాలం పూర్తవ దంతో వారందరికీ పేరుపేరునా హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి సహకారంతో ఐదు సంవత్సరాల పాటు గ్రామ పంచాయతీల అభివృద్ధికి వీరంతా పాటు పడ్డారని అన్నారు. అలాగే సర్పంచులు, ఉప సర్పం చులు, వార్డు సభ్యులందరూ కూడా పదవీకాలం పూర్తయిన తర్వాత కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సమిష్టిగా కృషి చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. మళ్లీ మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత కూడా మన అందరి పైన ఉందని అన్నారు. మన గ్రామాల అభివృద్ధికి ఎంపి అవినాష్ రెడ్డి సహకారం ఎంతో ఉందని అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి మనకు ముందుండి చేయూతనిస్తున్నారని అన్నారు. ఈ విష యాన్ని ప్రతి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అందరూ గుర్తు పెట్టుకొని పార్టీ అభివృద్ధికి మనస్ఫూర్తిగా కృషి చేయాలని జడ్పిటిసి తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.

# డిమెర్జర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయండి

## - సీడ్స్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



**డోన్ – సూర్య వాస్తవం:** గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్గా ఉన్నప్పటి ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలకు సంబంధించిన సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్లోని డీమెర్జర్ సమస్యలకు సంబంధించి బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి ,తెలంగాణ సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎఫ్ఎసి షేక్ యాస్మిన్ భాష సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో డీమెర్జర్ ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయడానికి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు వారు జారీ చేశారు. అదేవిధంగా రెండు రాష్ట్రాల సంస్థల ఉద్యోగుల ప్రయోజనార్థం ప్రావిడెంట్ ఫండ్ ఈడిఎఫ్ గురించి వారు చర్చించారు.

# గోకులం షెడ్డును ప్రారంభించిన మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ – సూర్య వాస్తవం:** మండల పరిధిలోని లత్తవరం గ్రామ పంచాయతీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ కింద నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పన జరగాలని, రైతులకు మేలు చేకూరాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల్లో పశువుల సంరక్షణతో పాటు, రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ గోకులం షెడ్ల ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిప్రసాద్, ఏపిఓ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్ విజయకుమార్, సూర్యప్రకాష్ సాంకేతిక సిబ్బంది, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు, లబ్ధిదారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సభాభవనంలో మండల సర్వసభ్య సమావేశం

## - ఎంపీడీవో కుళాయమ్మ



**వేంపల్లె – సూర్య వాస్తవం:** వేంపల్లి ఎంపీడీవో కార్యాలయంలోని వైఎస్సార్ సభాభవనంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పిటిసి మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి, ఎంపీడీవో కుళాయమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపిటీసీలు మణిగోపాల్ రెడ్డి, కటిక చంద్ర, రహంతుల్లా ఖాన్, భారతి తదితరులు తాగునీటి సమస్య, పట్టణంలో రోడ్ల సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సమస్య, తదితర సమస్యలను సభాభవనంలోని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలను పరిష్కరించాలని జడ్పిటిసి మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి సంబందిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ వేంపల్లి లోని పాపాఘ్ని నది నుంచి పట్టణంలో తాగునీటిని విస్తరించనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను 300 పైపులు, 40 గేటువాళ్లు అవసరమవుతాయని సాంకేతిక నిపుణులు తెలిపారని అన్నారు. ఇందుకు 10 లక్షల రూపాయలు వ్యయం అవుతుందని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు తమకు తెలిపారని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి తాగునీటి సమస్యను పూర్తిగా అరికట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ పనులు ఏ కాంట్రాక్టర్ చేపట్టినా కాల పరిమితిలో పూర్తి చేయాలని నాయకులకు తెలిపారు. దీంతో సమావేశం లోని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ఉప మండలాధ్యక్షురాలు షేక్. మెహతాజ్, రమణమ్మ, పలువురు ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహకారంతో

# జిల్లాను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తాం...

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్
-శ్రీ సత్య సాయి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలి....
రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్
-జిల్లాలో రైతాంగానికి ప్రభుత్వ పథకాలపై మరింత అవగాహన పెంచాలి...
- మంత్రి సవితమ్మ




**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం:** రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో శ్రీ సత్యసాయి జిల్లాను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తామని శ్రీ సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లో బుధవారం జిల్లా ఇన్చార్జి మంత్రిఅనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రులు సవితమ్మ, సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎంఎస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,ఎస్పీ సతీష్ కుమార్,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ధర్మవరం నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్ ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఇతర డైరెక్టర్లు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సమావేశాన్ని ప్రారంభించి వ్యవసాయం ఉద్యానవనం పశుసంవర్ధకం విద్యా వైద్యం జిల్లాలో చేపట్టిన పలు రహదారుల నిర్మాణం జిల్లాలోని హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్టు వివరాలు తదితర అంశాలను సమావేశానికి హాజరైన మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని, కరువు ప్రాంతమైన శ్రీ సత్య సాయి జిల్లా అభివృద్ధి పథంలో నడిపించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారం ఎంతో ఉందన్నారు. ముఖ్యమంత్రి చెబుతున్నట్లుగా రైతులందరికీ డ్రోన్ సాంకేతికతను అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు సత్యసాయి జిల్లాకు తగినంత నిధులు కేటాయించ బద్దాయని జిల్లాలో ఉన్న చేనేత కార్మికులకు ఉచితంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు ఎక్కువగా ఉండడం వల్ల సి ఎస్ ఆర్ నిధులు జిల్లా అభివృద్ధికి ఉపయోగపడతాయన్నారు. జిల్లాలోని ఎస్సీ ఎస్టీ, బీసీల సంక్షేమ, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించి హెచ్‌ఎంఎస్‌ఎస్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి రైతందానికి నీరు అందించా లని జిల్లాలోని ప్రతి చెరువును నీటితో నింపాలన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలను ముఖ్యమంత్రివర్యుల దృష్టికి మరియు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ మరియు జౌళి శాఖ మంత్రివర్యులు సవిత మాట్లాడుతూ రైతాంగానికి ప్రభుత్వం ద్వారా అందించే డ్రోన్ సాంకేతికతపై మరింత అవగాహన కల్పించాలని జిల్లాలో ఎక్కువగా పండిస్తున్న మల్బరీ పంటపై దృష్టి సారించాలని మామిడి పంటకు సంబంధించి ఫ్రూట్ కవర్లపై అవగాహన పెంచి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ సందర్భంగా కదిరి మడకశిర పుట్టపర్తి ఎమ్మెల్యేలు... వారి నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాలను జిల్లా కలెక్టర్ మరియు అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

## జలజీవన్ మిషన్ పనులు వేగవంతం చేసి

# ప్రతి ఇంటికి తాగునీరు అందించాలి

### - కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లాలో రూ.2370 కోట్ల వ్యయంతో జలజీవన్ మిషన్ పథకం కింద అమలవుతున్న మొదటి దశ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించి పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా పెద్దమండెం మండలం కలిచెర్ల గ్రామం వద్ద నిర్మాణంలో ఉన్న 24 వేల కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ గ్రిడ్ సంపు (రిజర్వాయర్) పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ నాణ్యత, పనుల వేగం, సాంకేతిక ప్రమాణాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసు కున్నారు. పనులు ప్రణాళిక ప్రకారం కొనసాగుతున్నాయా లేదా అన్న దానిపై ప్రత్యేక దృష్టి సారించారు. అధికారులు కలెక్టర్‌కు వివరించిన ప్రకారం, కడప జిల్లా గండికోట రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకుని గుర్రంకొండ వరకు సరఫరా చేయడం జరుగుతుందని, అక్కడ శుద్ధి చేసి పీలేరు నియోజకవర్గానికి పంపిణీ చేస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రాజెక్టులో భాగంగా వెలుగులు రిజర్వాయర్ నుంచి రాయచోటి నియోజకవర్గానికి నీటి సరఫరా జరుగుతుందని వివరించారు. రెండవ దశలో మదనపల్లి, పుంగనూరు నియోజకవర్గాలకు కూడా తాగునీటి సరఫరా విస్తరించబడుతుందని తెలియజేశారు. ఇప్పటివరకు దాదాపు 100 కిలోమీటర్ల పైప్‌లైన్ కొనుగోలు



(ప్రొక్యూర్‌మెంట్) పూర్తయ్యిందని, తంబళ్లపల్లి నియోజ కవర్గ పరిధిలో 45 కిలోమీటర్ల పైప్‌లైన్ వేయడం పూర్తయిందని అధికారులు తెలిపారు. గాలివీడు వద్దనే పైపుల తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల పనులు మరింత వేగవంతం అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టులోని అన్ని పనులను సమాంతరంగా (సైమల్టేనియస్‌గా) పూర్తి చేయాలని, ఎక్కడా ఆలస్యం జరగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రాజెక్టు నిర్దేశించిన కాలపరిమితిలోగా పూర్తయ్యేలా చర్యలను వేగవంతం చేయాలని, ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి ఇంటికి కులాయి ద్వారా శుద్ధి చేసిన తాగునీరు అందించే సంకల్పం నెరవేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సతీష్ కుమార్, డిఈలు, ఏఈలు, తహసీల్దార్, ఎంపీడీవో ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# త్వరలో కొత్త పింఛన్లు: ఎమ్మెల్యే కాలువ

**కనేకల్ – సూర్య వాస్తవం:** అర్హులైన వారికి త్వరలో కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయాన్ని పరిశీలిస్తున్నారని కనేకల్లు మండలం పులిచర్లలో బుధవారం నిర్వహించిన సామూహిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్ డబ్బు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీనే పేదల సేవ పేరుతో క్రమం తప్పకుండా పెన్షన్ అందిస్తోందన్నారు. ఒకవేళ ఒకటవ తేదీ సెలవు రోజు అయితే ముందు రోజే ఇస్తున్నామన్నారు. ఈ 22 నెలల కాలంలో సుమారు రూ.60 వేల కోట్లు పెన్షన్ రూపంలో అందజేయడం జరిగిందన్నారు. పెన్షన్ అందుకున్న వారిలో కనిపిస్తున్న సంతృప్తి చూసి చాలా ఆనందం వేస్తోందన్నారు. ఇంత



మంచి కార్యక్రమం ద్వారా ఎలాంటి పని చేయలేని నిస్సహాయులు, కదలలేని స్థితిలో ఉన్నవారు, దివ్యాంగులు తమ సొంత మందులు, తిండి ఖర్చులు భరిస్తూ కుటుంబానికి కూడా కాస్త ఆసరాగా నిలుస్తున్నారన్నారు. లక్ష్మి అని డిగ్రీ చదువుకున్న ఒక దివ్యాంగురాలు చంద్రబాబు అందిస్తున్న రూ.6వేల సాయంతో తన వ్యక్తిగత చదువుకు, ఇతర ఖర్చులకు సరిపోతుందని సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. ఆమె జీవితానికి ఈ డబ్బు ఒక భరోసానిస్తోందన్నారు . అలాగే పెద్దన్న అనే 98 ఏళ్ల వయోవృద్ధుడు రూ.నాలుగువేల పెన్షన్ తీసుకు ంటున్నారన్నారు. ఈ వృద్ధాప్యంలో ఈ డబ్బు తనకు తినడానికి అలాగే మందులకు ఉపయో గపడుతుందని సంతృప్తి చెందారన్నారు. అనేక మంది ప్రభుత్వం ఇస్తున్న సామాజిక పెన్షన్ పై ఆధారపడి సంతోషంగా జీవితాన్ని కొనసాగిస్తున్నారన్నారు. పేదల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రేమ, అభిమానం ఈ రూపంలో వారికి భరోసానిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో విజయసింహారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి మరియు మండల కన్వీనర్ వన్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు లాలేప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, సుదర్శన్, బసవరాజ్, ఆది, వెంకటేశులు, షేక్ ముజ్జు,రమేష్, మారుతీ, బెనికల్ రమేష్, హనుమాపురం సర్పంచ్ జయరాం చౌదరి, టౌన్ కన్వీనర్ అనిల్, , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారులకు ప్రాధాన్యం

### - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**కనగానపల్లి- సూర్య వాస్తవం:** గ్రామీణ ప్రాంత రహదారులకు ప్రాధాన్యం ఇచ్చి, అభివృద్ధి చేయనున్నట్లు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. కనగానపల్లి మండలం పాతపాల్యం గ్రామానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.30 లక్షలతో మంజూరైన రహదారిని బుధవారం ఆమె ప్రారంభించి జాతికి అంకితం చేశారు. రహదారుల అభివృద్ధితోనే పల్లెల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆమె అన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈఈ కె.లక్ష్మీనారాయణ, ఏఈఈ శేషయ్య, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనలో వెనుకబడితే చర్యలు తప్పవు

### - జూమ్ కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ శైలజ



**అనంతపురం- సూర్య వాస్తవం:** ప్రధానమంత్రి అవాస్ యోజన గ్రామీణ్ గృహ నిర్మాణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్య సాధనలో వెనుకబడితే చర్యలు తప్పవని హౌసింగ్ శాఖ అనంతపురం పీడీ శైలజ హెచ్చరించారు. జిల్లా కార్యాలయంలోని తన ఛాంబర్ నుంచి జిల్లాలోని ఈఈలు, డీఈఈలు, ఏఈఈలతో బుధవారం సాయంత్రం ఆమె జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డివిజన్లు, మండలాల వారీగా ఆమె సమీక్షించారు. పురోగతిలో ముందున్న, వెనుకబడిన వారి వివరాలు వివరించారు. కేటాయించిన లక్ష్యం సాధించేందుకు ప్రతి అధికారి తన పరిధిలో ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఇక ఆప్షన్ 3 నుంచి 1, 2కు మార్పు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆమె స్పష్ట చేశారు. ఈ విషయంలో లబ్ధిదారుల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. దీని వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక ప్రయోజనం అందించేందుకు సులభమవుతుందని పేర్కొన్నారు. బీఎల్, ఎల్.ఎల్, ఆర్.ఎల్ స్థాయిలోని ఇళ్ల నిర్మాణాలు తక్షణం పూర్తి చేయించాలని పీడీ శైలజ ఆదేశించారు.

# అనుమానంతో భార్యను చంపిన భర్త అరెస్టు

**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి కేసు వివరాలు:గుత్తి పిఎస్ సిఆర్ .నెంబర్ .74/2026 యు /ఎస్ 103 (1) బీన్స్ నిందితుడి వివరాలు:కట్టేల శివ లింగయ్య,వయ సు 48 సం,,ఎస్/ఓ మదికేరప్ప, కులం కురుబ, బీసీ కాలనీ, మైనాపురం గ్రామం, ఓబులాపురం పోస్ట్, గుంతకల్లు మండలం, అనంతపురం జిల్లా నేపథ్యం. ముద్దాయి శివలింగయ్య తన భార్య మీద అనుమానంతో గొడవపడేవాడని, ఆ క్రమంలో భార్య లక్ష్మి ప్రవర్ధన పైన అనుమానం పెంచుకొన్న ముద్దాయి శివలింగయ్య తన భార్యను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని తేదీ 31.03.2026 బళ్లారిలో జరిగే దేవరకు వెళ్ళడానికి ఉదయం సుమారు 07:00 గంటలకు కదిరిపల్లి గ్రామం నుండి తన భార్యను తన ఏపీ02- ఏబి-4 931 నం బరుగల మోటార్ సైకిల్ పైన ఎక్కించుకొని దేవరకు పోకుండా పూలకుంట గ్రామం దగ్గర గల ఎస్ఆర్ కె కంకర ఫ్యాక్టరీ క్వారీ ప్రాంతంలోకి ఒంటరిగా తీసుకుపోయి అక్కడ గొడవ పెట్టుకొని, ఉదయం సుమారు 09:30 గంటల సమయంలో రాళ్ళతో తలపైన కొట్టి చంపడమైంది. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో, గుత్తి సిఐ,యం.రామారావు, సిబ్బంది కలిసి 01.04.2026 వ తేదీ ఉదయం 11:45 గంటలకు గుత్తి టౌన్, లచ్చానపల్లి రోడ్డులో గల రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడిని అరెస్టు చేసి,అతని వద్ద నుండి మోటార్ సైకిల్‌ను, రక్తపు మరకలు గల బట్టలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టులో పాల్గొన్న అధికారులను, సి బ్బందిని ఎస్పీ అభినందించారు.



# క్రేజీ సినిమాలపై
# ఉస్తాద్ భగత్‌సింగ్ ఎఫెక్ట్!



ఒక్కరి కోసం తీసుకునే నిర్ణయాలు ఎంతో మందిని ఎఫెక్ట్ చేస్తాయంటారు. అది -ఉస్తాద్ భగత్‌సింగ్- విషయంలో అక్షరాలా నిజమైందా? అంటే నిజమైందని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. వివరాల్లోకి వెళితే..పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఐదేళ్ల క్రితం అంగీకరించిన మూవీ -ఉస్తాద్ భగత్ సింగ్-. 2021లో -భవదీయుడు భగత్‌సింగ్- పేరుతో ఈ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. కొత్త కథ, పవన్‌ని దృష్టిలో పెట్టుకుని హరీష్ శంకర్ ప్రత్యకంగా రాసుకున్న కథతో చేయాలనుకున్నారు. ఆ తరువాత స్టోరీ మారింది..టైటిల్ కూడా -భవదీయుడు భగత్‌సింగ్- కాస్తా -ఉస్తాద్ భగత్‌సింగ్-గా మారింది.డిసెంబర్‌లో దీన్ని స్టార్ట్ చేశారు. పవన్ కల్యాణ్ ఏపీ రాజకీయాల్లో బిజీగా ఉన్న కారణంగా ఆయన డేట్స్ వీలుని బట్టి షూటింగ్ చేస్తూ వచ్చారు. ఫైనల్‌గా సినిమాని పూర్తి చేసి 2026 మార్చి 26న రిలీజ్ చేయాలని డేట్ ఫిక్స్ చేశారు. రామ్ చరణ్ -పెద్ది- రిలీజ్ డేట్ మార్చి 27. బాబాయ్ సినిమా వస్తుండటంతో అబ్బాయ్ -పెద్ది- రిలీజ్‌ని టీమ్ ఏప్రిల్ 30కి మార్చేసింది. ఇక్కడే అసలు కథంతా మొదలైంది. -ఉస్తాద్ భగత్‌సింగ్-, పెద్ది రిలీజ్ అయిపోతే సాఫీగా తమ తమ సినిమాలని వరుసగా థియేటర్లలోకి తీసుకురావచ్చని చిన్న సినిమాలు, టైర్ టు హీరోల సినిమాలు ప్లాన్ చేసుకున్నాయి. ఉస్తాద్ భగత్‌సింగ్- సడన్ ఎంట్రీతో వీటీ ప్లాన్ మొత్తం మారి తలకిందులైపోయింది. -పెద్ది- రిలీజ్‌ని బట్టి థియేటర్లలోకి తమ సినిమాలని కూడా తీసుకొచ్చేయాలని అఖిల్ -లెనిల్-, నిఖిల్ స్వయంభు, నాగచైతన్య వృషకర్మ, వరుణ్ తేజ్ -కొరియన్ కనకరాజు-, సాయి ధరమ్ తేజ్ -సంబరాల ఏటిగట్టు- వంటి టైర్ 2 హీరోల సినిమాలతో పాటు చిన్న సినిమాలు కూడా గట్టిగానే ప్లాన్ చేసుకున్నాయి. ప్రమోషన్స్‌ని కూడా పక్కా ప్రణాళికతో సిద్ధం చేసుకున్నాయి. అయితే వాటన్నింటి ప్లానింగ్‌కు -ఉస్తాద్ భగత్‌సింగ్- భారీ ఎఫెక్ట్ ఇచ్చిందని చెబుతున్నారు.అంతే కాకుండా -ధురంధర్ 2- కూడా తీవ్ర ప్రభావాన్ని చూపించిందని ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. సమ్మర్ బరిలో నిలవాలని చాలా మంది హీరోలు తమ సినిమాలని సిద్ధం చేసుకుని రిలీజ్‌కు రెడీ అయిపోయారు. కానీ వారి ప్లానింగ్‌కు భారీ షాక్ ఇచ్చాయి ఉస్తాద్ భగత్‌సింగ్, ధురంధర్ 2. ఈ రెండు సినిమాల కారణంగా తెలుగులో టైర్ 2 హీరోల నుంచి చిన్న సినిమాల వరకు రిలీజ్‌లని వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. మార్చి 26న రావాలనుకున్న రామ్ చరణ్ -పెద్ది- ఏప్రిల్ 30కి వెళ్లిపోయింది. టోవినో కీలక వ్యాఖ్యలు ఇప్పుడు అది కూడా కాదని, రిలీజ్ జూన్‌కు మారిందనే వార్తలు షికారు చేస్తున్నాయి. దీంతో ప్రతి సినిమా రిలీజ్ డేట్ మారిపోయి పరిస్థితి అస్థవ్యస్థంగా మారిందని, ఒక్క సినిమా ఎన్నో సినిమాల భవితవ్యాన్ని మార్చేసిందని పలువరు టాలీవుడ్ వర్గాలు వాపోతున్నారు.

-పెద్ది- అనుకున్నట్టుగా ఏప్రిల్ 30నే వచ్చేస్తే ఓకే లేదా చివరి నిమిషంలో రిలీజ్ డేట్‌ని జూన్‌కి మార్చేశాం అంటే మిగతా సినిమాల పరిస్థితి ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని, మేకర్స్ ఈ విషయంలో క్లారిటీని ఇచ్చి -పెద్ది- ఏప్రిల్ 30నే వచ్చేస్తుందని ప్రకటించాలని, అలా చేస్తేనే మిగతా సినిమాల రిలీజ్‌లకు ఎలాంటి కన్ఫ్యూజన్ ఉండదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.

# చందమామ కథలా 'రాకాస' సాగుతుంది
## : మానస శర్మ

'రాకాస' సినిమా ఓ అందమైన చందమామ కథలా సాగుతుంది. నేటి సమాజంలోని పరిస్థితులకు అద్దం పడుతుంది. మాస్, క్లాస్‌తోపాటు అన్ని తరగతుల ప్రేక్షకుల అభిరుచులను దృష్టిలో పెట్టుకుని ఈ సినిమా సాగుతుంది. థియేటర్‌లో సినిమా చూసినంతసేపూ ప్రేక్షకులు వినోదాన్ని బాగా ఎంజారు చేస్తారు. హాయిగా నవ్వుకుంటారు. మంచి సినిమాను వీక్షించామనే భావనతోనే బయటకు వస్తారు. ఏదోలా కాకుండా అన్ని ఎలిమెంట్లు మిలితం చేసి సరికొత్త కథతో తీసిన సినిమానే 'రాకాస'. ఈనెల మూడో తేదీన థియేటర్లలో విడుదల చేస్తున్నాం. ఆదరించాలని ప్రేక్షకులను కోరుతున్నాం. మాది శ్రీకాకుళం జిల్లా. నేను మొదటగా యూట్యూబ్‌లో 'మ్యాడ్ హౌస్' చేశా. ఆ తర్వాత 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి క్రియేటర్, రైటర్‌గా పనిచేశా. అనంతరం 'బెంచ్‌లైఫ్' సిరీస్‌ను చేశా. ఇది నాకు నాలుగో ప్రాజెక్ట్. ఫాంటసీ, అడ్వెంచర్లతో తీసిన 'రాకాస' ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇస్తుంది. కామెడీ జానర్‌ను కలగలిపి తీశాం. హార్రర్ కామెడీ నేపథ్యం కూడా ఉంటుంది. సంగీత్ అద్భుతంగా నటించారు. నిహారిక మంచి గైడెన్స్ ఇచ్చారు. నయన్ సారిక నటన కూడా చాలా బాగుంటుంది. రాకాస విడుదల తర్వాత కొత్త ప్రాజెక్టులను కూడా ప్రకటిస్తాం' అని దర్శకురాలు మానసశర్మ అన్నారు. 'రాకాస' మంచి చందమామ లాంటి కథ.. డైరెక్టర్ మానస శర్మ. జీ స్టూడియోస్ సమర్పణలో నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్‌కుమార్ బన్సల్ తెరకెక్కించిన సినిమా 'రాకాస'. ఈ సినిమాతో మానస శర్మ డైరెక్టర్‌గా గా వెండితెరకు పరిచయమవుతున్నారు. సంగీత్ శోభన్, నయన్ సారిక కథానాయికలు. ఈనెల మూడోతేదీన విడుదల కానున్న 'రాకాస' సినిమా విశేషాలను చిత్ర దర్శకురాలు మానస శర్మ మీడియాతో పలు అంశాలను పంచుకున్నారు.









# లక్నో తడబ్యాటు

- బ్యాటింగ్‌లో మెరిసిన రిజ్వీ
- బౌలింగ్‌లో నటరాజన్, ఎన్గిడి
- ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం

**లక్నో:** లక్నో సూపర్‌జెయింట్స్(ఎల్ఎస్‌జి) తొలి మ్యాచ్‌లోనే తడబడింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు ఎన్గిడి(3/27), నటరాజన్(3/29)కి తోడు కుల్దీప్ యాదవ్(2/31) కట్టడిగా బౌల్ చేశారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన లక్నో జట్టు 18.4ఓవర్లలో 141 పరుగులకే ఆలౌటైంది. ఛేదన లో భాగంగా ఢిల్లీ జట్టు 26పరుగులకే 4వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డా.. ఇంపాక్ట్ ప్లేయర్ గా బ్యాటింగ్‌కు దిగిన సమీర్ రిజ్వీ అర్ధసెంచరీకి తోడు స్టబ్స్ మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. ముఖ్యంగా రిజ్వీ(70 నాటౌట్; 47 బంతుల్లో 5ఫోర్లు, 4సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌కి తోడు స్టబ్స్(39నాటౌట్; 32బంతుల్లో 3ఫోర్లు, సిక్సర్) రాణించారు. వీరిద్దరూ 5వ వికెట్‌కు 119 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నోకు శుభారంభం దక్కలేదు. కెప్టెన్ రిషబ్ పంత్(7) రనౌట్ కావడంతో జట్టు వికెట్ల పతనం మొదలైంది. ఆ తర్వాత మార్‌క్రమ్(11), బడోనీ(0), పూరన్(8) నిరాశపరి చారు. దీంతో లక్నో 71పరుగులకే సగం వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో అబ్దుల్ సమద్ (36), మిఛెల్ మార్ష్(35)కి తోడు షాబాజ్ అహ్మద్ (15), ముకుల్ చౌదరి(14) లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌లో రాణించారు. కానీ చివర్లో షమీ(1), నోర్జే(0), మొహిసిన్ ఖాన్(0) స్వల్ప స్కోర్లకే పెవీలి యన్‌కు చేరడంతో లక్నో ఇన్నింగ్స్ 141పరుగులకు ముగిసింది. ఛేదనలో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌కూ శుభారంభం దక్కలేదు. కెఎల్ రాహుల్(0)ను మహ్మద్ షమీ బౌల్డ్ చేయగా.. నిస్సంకను ప్రిన్స్ యాదవ్ త్వరగా పెవీలియన్‌కు పంపాడు. నితీశ్ రాణాకు తోడు కెప్టెన్ అక్షర్ పటేల్(0) డకౌట్ కావడంతో ఢిల్లీ జట్టు 26పరుగులకే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు దిగిన సమీర్ రిజ్వీ కెప్టెన్ నమ్మకాన్ని వమ్ము కానీయలేదు. ఫోర్లు, సిక్సర్లతో అర్ధసెంచరీ సాధించి జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. లక్నో బౌలర్లు ప్రిన్స్ యాదవ్‌కు రెండు, షమీ, మొహిసిన్ ఖాన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సమీర్ రిజ్వీకి దక్కింది.

స్కోర్‌బోర్డు...

లక్నో సూపర్‌జెయింట్స్ ఇన్నింగ్స్: మార్ష్ (సి)స్టబ్స్ (బి)కుల్దీప్ 35, పంత్ (రనౌట్) ముఖేష్ కుమార్ 7, మార్‌క్రమ్ (బి)అక్షర్ పటేల్ 11, బడోనీ (సి)కెఎల్ రాహుల్ (బి)నటరాజన్ 0, పూరన్ (బి)ఎన్గిడి 8, అబ్దుల్ సమద్ (సి)డేవిడ్ మిల్లర్ (బి)నటరాజన్ 36, ముకుల్ చౌదరి (సి అండ్ బి)కుల్దీప్ 14, షాబాజ్ అహ్మద్ (నాటౌట్) 15, మహ్మద్ షమీ (బి)కుల్దీప్ (బి)నటరాజన్ 1, నోర్జే (సి)స్టబ్స్ (బి)ఎన్గిడి 0, మొహిసిన్ ఖాన్ (సి)ముఖేష్ కుమార్ (బి)ఎన్గిడి 0, అదనం 14. (18.4ఓవర్లలో ఆలౌట్) 141పరుగులు.

వికెట్ల పతనం: 1/19, 2/48, 3/49, 4/65, 5/71, 6/105, 7/138, 8/140, 9/141, 10/141

బౌలింగ్: ముఖేష్ కుమార్ 3-0-17-0, ఎన్గిడి 3.4-0-27-3, అక్షర్ పటేల్ 3-0-17-1, నటరాజన్ 4-0-29-3, కుల్దీప్ 4-0-41-2, విప్‌రాజ్ నిగమ్ 1-0-8-0.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: కెఎల్ రాహుల్ (సి)మొహిసిన్ ఖాన్ (బి)సిరాజ్ 0, నిస్సంక (సి)పంత్ (బి)ప్రిన్స్ యాదవ్ 1, నితీశ్ రాణా (సి)అబ్దుల్ సమద్ (బి)మొహిసిన్ ఖాన్ 15, సమీర్ రిజ్వీ (నాటౌట్) 70, అక్షర్ పటేల్ (బి)ప్రిన్స్ యాదవ్ 0, స్టబ్స్ (నాటౌట్) 39, అదనం 20. (17.1ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 145పరుగులు.

వికెట్ల పతనం: 1/0, 2/21, 3/25, 4/26

బౌలింగ్: షమీ 4-0-28-1, ప్రిన్స్ యాదవ్ 3-0-20-2, మొహిసిన్ 4-1-19-1, నోర్జే 4-0-39-0, షాబాజ్ 1-0-16-0, మార్‌క్రమ్ 1-0-13-0, అబ్దుల్ సమద్ 0.1-0-6-0.



## శిశు, మాతృ మరణాలు జరగకుండా

# వైద్య సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలి

### - డీఎంహెచ్ఓ డాక్టర్ ఈబీ దేవి



**అనంతపురం వైద్యం-సూర్యవాస్తవం :** అనంతపురంలోని స్థానిక డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో డాక్టర్ ఈబి దేవి అధ్యక్షతన జిల్లాలో జరిగిన మాతృ మరణాలు శిశు మరణాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో, 5 శిశు మరణాలు, ఒక మాతృ మరణంపై సమీక్ష నిర్వహించారు. గ్రామస్థాయిలో పనిచేసిన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ముఖ్యంగా మాత శిశు సేవలపై శ్రద్ధ వహించి భవిష్యత్తులో జిల్లాలో ఎలాంటి మాతృ, శిశు మరణములు జరగకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వము ఆసుపత్రి నుండి ఇచ్చు సేవలు పకడ్బందీగా నిర్వహించాలని గ్రామస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలో ఉన్న గర్భవతులు గాని బాలింతలు గాని చిన్న పిల్లలకు తగిన పరీక్షలు నిర్వహించి ప్రమాదకరమైన లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యాధికారి వద్దకు తీసుకువెళ్లి పరీక్షలు చేయించి మందులు ఇప్పించి వాటిని క్రమం తప్పకుండా వాడేలా చూడాలని చెప్పారు. గ్రామస్థాయిలో ముఖ్యంగా గర్భవతులు బాలింతలు మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన అంగన్ వాడి కేంద్రం నుండి పోషకాహారం తీసు కోవాలని అలాగే కాన్పు అయిన తర్వాత 180 రోజులు ఐరన్, క్యాల్షియం మాత్రలు వాడాలని చెప్పారు. ప్రతి నెల 9వ తేదీ, 10వ తేదీ పిఎంఎస్ఎంఏ ప్రోగ్రామ్ నందు కచ్చితంగా పీహెచ్ స్థాయిలో ఉన్న గర్భిణులకు వైద్య అధికారులు తప్పక పరీక్ష చేయాలని తెలిపారు. ముఖ్యంగా టీనేజ్ ప్రెగ్నెన్సీని



అరికట్టాలని, హై రిస్క్‌తో ఉన్న గర్భవతుల్ని గుర్తించి పీహెచ్సీ పరిధిలో ఉన్న వైద్య సిబ్బంది సూపర్వైజర్స్‌తో మొదలుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఐదు ప్రెగ్నెన్సీ సుఖ ప్రసవం జరిగే వరకు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు, చిన్న పిల్లల విషయంలో బరువు తక్కువతో పుట్టిన,తల్లిపాలు సరిగా లేకపోయినా, వారిని గుర్తించి జిల్లా కేంద్రంలో ఉన్న న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్పించాలని తెలియజేశారు ఇదే సందర్భంలో తల్లికి పిల్లలకు పాలు పట్టే విషయంపై తగు సూచనలు సలహాలు అంద జేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్, డిసిహెచ్ఎస్ సర్వజన ఆసుపత్రి నుండి డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ ప్రత్యూష డాక్టర్ సుజాత, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి,డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి డిపిఎంఓ, డాక్టర్ బి.విష్ణుమూర్తి ప్రోగ్రామ్ ఆఫీసర్, ఆర్డిటి సిబ్బంది డాక్టర్ గౌసో, డి పి హెచ్ ఎన్ ఓ ప్రమీల దేవి, హేమలత పాల్గొన్నారు.



## ఎస్ఎల్ఎన్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**ఉరవకొండ - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ ప్రభుత్వం 2024 జూన్ నుండి పింఛన్ మొత్తాలను గణనీయంగా పెంచింది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు పింఛన్ ఇస్తుంది. ఈ కార్యక్రమం ఉరవకొండలోని ఎస్ఎల్ఎన్ కాలనీలో ఘనంగా జరిగింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు ఉదయం 7 గంటలకే వార్డు మెంబెర్ స్వర్ణ వార్డు సిబ్బంది, బూత్ ఇంచార్జి కరెంట్ రమేష్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలైంది. నాయకులు, వార్డు సిబ్బంది, ఇంటింటికి వెళ్లి పింఛన్ అందచేశారు. ఇలా ప్రతి నెల 1వ తేదీన పింఛన్ ఇస్తునందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు కరెంట్ రమేష్, ఏవీఆర్ఓ సంధ్య, బీజేపీ యువనాయకుడు నిఖిల్ రాయల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు కరెంట్ రమేష్, ఏవీఆర్ఓ సంధ్య, బీజేపీ యువ నాయకుడు నిఖిల్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సేవలు అభినందనీయం

### - జడ్పిటిసి మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** మండలంలోని అన్ని గ్రామాల సర్పంచుల సేవలు అభినందనీ యమని జడ్పిటిసి మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి కొనియాడారు. ఏప్రిల్ 2వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగియనున్న సందర్భంగా వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలోని వైఎస్సార్ సభాభవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండ లంలోని అన్ని గ్రామాల సర్పంచులను శాలువాలు కప్పి, పూలదండలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో కృషి చేశారని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో వారు చూపిన కృషి ప్రశంసనీయమని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో గ్రామాల రూపురేఖలు మారేలా అభివృద్ధి పనులు చేపట్టారని, పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు వారు నిరంతరం శ్రమించారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో ముందుండాలని, తమ అనుభవంతో గ్రామాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుళాయమ్మ, పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని సర్పంచులను అభినందించారు.

## పీఎం ఇంటర్న్‌షిప్ పోస్టర్ ఆవిష్కరణ



**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం :** భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పీఎం ఇంటర్న్ షిప్ ఫేజ్-3కి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. జిల్లాలోని అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో పనిచేసే అవకాశం పొందడమే కాకుండా, ప్రాక్టికల్ అనుభవం కూడా పొందగలరు. ఈ ఇంటర్న్‌షిప్ కాలం 6 నుండి 9 నెలలు ఉండగా, ఎంపికైన వారికి నెలకు సుమారురూ.9,000 వరకు స్టైపెండ్ అందించబడుతుంది. అదనంగా, పీఎంజేజేబీ, పీఎంఎస్‌బీవై ఇన్సూరెన్స్ సదుపాయాలు కూడా కల్పించబడతాయి.

**అర్హతలు:**

వయస్సు: 18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలి

విద్యార్హతలు: 10వ తరగతి, 12వ తరగతి, ఐటీఐ డిప్లొమా, డిగ్రీ, B.Sc / B.Com / B.A / B.PG తదితరులు

కుటుంబ వార్షిక ఆదాయం రూ.12 లక్షల లోపు ఉండాలి

**అర్హత లేనివారు:**

ITI/IIM ట్రైనర్లు

CA/MBBS/PhD వంటి ఉన్నత విద్యార్థులు

ప్రభుత్వ ఉద్యోగులు లేదా పూర్తి సమయ ఉద్యోగంలో ఉన్నవారు

ఈ పథకం ద్వారా యువతకు నైపుణ్యాలు పెంపొందించుకోవడంతో పాటు, ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకునే మంచి అవకాశం లభిస్తుందని తెలిపారు. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం సంబంధిత కోఆర్డినేటర్లను సంప్రదించాలని సూచించారు.

రాయచోటి : 9550104260, 9177143181

మదనపల్లె : 6301612761, 9553202509

తంబాలపల్లె : 9741432931, 9618655759

పీలేరు : 7799587687

అందువల్ల అన్నమయ్య జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తును మెరుగు పరచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున పిలుపునిచ్చారు.

## హుసేనాపురం పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

### - మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల



**ప్యాపిలి - సూర్య వాస్తవం:** ప్యాపిలి మండలంలోని హుస్సేనపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం రుచి, ప్రమాణాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకమైన ఆహారం, పరిశుభ్రమైన తాగునీరు నిరంతరం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల అభివృద్ధి, సంక్షేమం కోసం పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలిపారు. అలాగే, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసు కునేందుకు వారితో నేరుగా చర్చించారు. భోజనం, ఆరోగ్యం, తాగునీరు, వసతి వంటి అంశాలలో ఉన్న ఇబ్బందు లను వివరంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పార్లమెంటు ఎస్టిమేట్ కమిటీ సభ్యునిగా ఎంపీ అవినాష్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

### - ఉప మండలాధ్యక్షులు బాబా షరీఫ్



**వేంపల్లె - సూర్య వాస్తవం:** పార్లమెంటు ఎస్టిమేట్ కమిటీ సభ్యునిగా కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షణీయమని వేంపల్లి ఉప మండలాధ్యక్షులు బాబా షరీఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాబా షరీఫ్ మాట్లాడుతూ, అవినాష్ రెడ్డి సేవలు ప్రజల అభివృద్ధి దిశగా మరింత ప్రభావవంతంగా కొన సాగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సమ స్యలను పార్లమెంట్ వేదికగా సమర్థంగా ప్రస్తావిస్తూ, జిల్లాకు అవసరమైన నిధులు మరియు అభివృద్ధి కార్య క్రమాలను తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఎస్టిమేట్ కమిటీ సభ్యునిగా అవినాష్ రెడ్డి ఎన్నిక కావడం జిల్లాకు గర్వకారణమని, దీనివల్ల అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ, రైతులు, విద్యార్థులు, యువత, పేద ప్రజల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఉప మండలాధ్యక్షులు బాబా షరీఫ్ ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన సుగవాసి ప్రసాద్ బాబు, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**కడప/ అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో నిర్వహిస్తున్న శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి సాయంత్రం ఒంటిమిట్ట హెలిపాడ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అధికారులు, ప్రజాప్రతినిధులు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడున్న వారిని ఆప్యాయంగా పేరుపేరున పలకరించారు. అనంతరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

**స్వాగతం పలికిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

కడప జిల్లాలోని ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్టలో పవిత్రక్షేత్రం కోదండ రామస్వామి దేవాలయం లో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించనున్న కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర రవాణా, యువజన అండ్ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## కదిరి ఎమ్మెల్యే అసత్యాలు మాట్లాడడం మానుకోవాలి

### - కడప వైసీపీ యువజన విభాగ ఉపాధ్యక్షుడు రహంతుల్లా ఖాన్



**వేంపల్లె - సూర్య వాస్తవం:** కదిరి ఎమ్మెల్యే వెంకటప్రసాద్ అధికార మత్తులో ఏదేదో మాట్లాడుతున్నాడు. జగన్ మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, తన యజమాని చంద్రబాబు మెప్పుకోసం ఇలా నోటికొచ్చినట్లు మాట్లాడడం సంస్కారం కాదని ఇలాంటివాళ్లకు రాబోయే రోజుల్లో ప్రజలే సమాధానం చెబుతారు అని ఖాన్ ఎద్దేవా చేశారు. ఇలా సభ్య సమాజం దళదించుకునేలా వెంకట ప్రసాద్ ప్రసాద్ మాట్లాడడం సిగ్గుచేటు, ముస్లిం మైనారిటీ సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని కందికుంట ప్రసాద్ మాట్లాడడం, ముస్లిం సమాజాన్ని కించపరిచినట్లే, ఇలాంటి అస త్యాలు మాటలు మాట్లాడడం మానేసి, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా నడుచుకోవాలని ఖాన్ పేర్కొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

## శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో జరిగిన అద్భుత ఘట్టం



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** కూడేరులోని ప్రాచీన సంగమేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు జరుగుతుండగా, ఒక్కసారిగా ఒక నాగుపాము గర్భగుడిలోకి ప్రవేశించింది. సాధారణంగా పాములను చూడగానే భయపడే భక్తులు, అక్కడ జరిగిన దృశ్యాన్ని చూసి భక్తితో పరవశులయ్యారు. ఆ పాము ఎవరికీ ఎటువంటి హాని చేయకుండా, స్వామివారి గర్భగుడి లోపల ప్రశాంతంగా నిలిచిపోయింది. శివుడికి, నాగుపాములకు ఉన్న అనుబంధం పురాణకాలం నుంచీ ఉన్నదే. అందుకే ఈ ఘటనను చూసిన స్థానికులు మరియు భక్తులు సాక్షాత్తు ఆ పరమశివుడే నాగరాజు రూపంలో భక్తులకు దర్శనమిచ్చాడని నమ్ముతున్నారు. ఆలయంలో పూజలు జరుగుతున్న సమయంలో పాము రావడం ఆ ప్రాంతానికి మరియు భక్తులకు శుభం కలుగుతుందనే సంకేతంగా భావిస్తున్నారు.?కొద్దిసేపు అక్కడే నిశ్చలంగా ఉండి, భక్తులందరికీ కనువిందు చేసిన నాగుపాము, ఆ తర్వాత ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా దానంతట అదే ఆలయ ప్రాంగణం నుండి వెలుపలికి వెళ్ళిపోయింది.

## ద్వజా ప్రతిష్ట కుంభాబిషేకం మహోత్సవం



**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం:** మండలంలోని రేకులకుంట పంచాయతీలోని డి.అగ్రహారంలో జరుగుతున్న శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామ స్వామి దేవస్థానమునందు శ్రీ గణపతి,సుబ్రహ్మణ్య సహిత నూతన ధ్వజ ప్రతిష్టా కుంభాభిషేక మహోత్సవానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు చదిపి రాళ్ళ భూపేశ్ రెడ్డి, ఈశ్వరి దేవి మఠం మఠాధిపతి శ్రీ వీర శివ కుమార్ స్వామి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి ,మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, శ్రీయపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ యల్లటూరు సాంబశివారెడ్డి పూజ శివయ్య యాదవ్ కి పూజలు కార్యక్రమాలను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కనాల మల్లికార్జున రెడ్డి నిర్వహించారు. ఈ ప్రతిష్ట కు మాజీ మండల అధ్యక్షుడు మాలేపాటి సుబ్బారావు, శీలం నరసింహులు గౌడ్, అవుల దస్తగిరి,పురుషో త్తం రెడ్డి, రెడ్ల దీన్నే నాగ ఖాదర్, సురేంద్ర, పుటాల శివ,టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

## అవ్వతాతలకు అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు

**- భీమవరం గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోను బాబు**



**నాయుడుపేట –సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం భీమవరం గ్రామ పరిధిలో బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్‌లను తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోను బాబు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గోను బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని అవ్వతాతల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీ ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్‌లను అందజేస్తోందన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సూచనల మేరకు నాయుడుపేట మండలంలోని భీమవరం గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్‌లు పంపిణీ చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లను సత్కారించిన వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి



**పామిడి– సూర్య వాస్తవం:**పామిడి మండలంకు సంబందించిన వైస్సార్సీపీ గ్రామ సర్పంచ్ లు 5 సంవత్సరాల పదవీకాలం ముగింపు సందర్బంగా బుధవారంఅనిమిరెడ్డి ఫ్యాక్టరీ నందు ఏర్పాటు చేసిన అభినందన సభకు వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త,మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామి రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్య అతిధిగా వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి హాజరై గ్రామ సర్పంచ్లలను ఘనంగా సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా చెన్నకేశవ రెడ్డి,నారాయణ రెడ్డి కన్వీనర్లు కృష్ణ నాయక్, ఈశ్వర్ రెడ్డి, అనిమిరెడ్డి, దేవేంద్ర యాదవ్, మీసాల రామచంద్ర, రమణ రెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు బాబురావ్, సుబ్బారెడ్డి,హరి,సూరి, తుల్లా బాయ్,నాయకులు పామిడి మండల కార్యకర్తలు నాయకులు పాల్గొనటం జరిగింది.

## చైల్డ్ ప్రొటెక్షన్ అడ్వైజర్ కవిత ఆధ్వర్యంలో సిహెచ్సిలో విచారణ

- ఎట్టకేలకు పసికందును తల్లికి అప్పగించిన పోలీసులు
- బాధితురాలు ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు
- పసికందును కొనుగోలు చేసిన వ్యక్తులు వెలుగులోకి రాని వైనం
- తల్లి బిడ్డను వన్ స్టాప్ సెంటర్ కు తరలించిన పోలీసులు



**చెన్నూరు – సూర్య వాస్తవం:** చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డబ్బు కోసం కన్న బిడ్డను అమ్ముకున్న విషయంపై అటు పోలీసులు, ఇటు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా విచారణ చేపట్టడం జరిగింది. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ అడ్వైజర్ సునీత సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లతో అక్కడి స్టాఫ్ తో విచారించి ఆసుపత్రిలో కు.ని. ఆపరేషన్లు లో ఏ తేదీలలో నిర్వహించారు. వంటి విషయాలపై విచారణ చేశారు. అలాగే కన్నబిడ్డ దూరం కావడంతో తల్లడిల్లిన తల్లి లక్ష్మి నారాయణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రొద్దుటూరు లో గాలింపు చర్యలు చేపటగా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వీపర్గా పనిచేసే సుబ్బమ్మ అనే మహిళ వద్ద పసిబిడ్డ ఉండగా పోలీసులు ఆమెను అదుపులోనికి తీసుకొని చెన్నూరు పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. పోలీసు అదుపులో ఉన్న సుబ్రమణ్యం పోలీసులు విచారించగా తనకు చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే స్టాఫ్ నర్స్ కవిత ఇచ్చినట్లు ఆమె విచారణలో పోలీసులకు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై పూర్తిగా విచారించగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే స్టాఫ్ నర్స్ కవిత, సెక్యూరిటీ గార్డ్ భైరవ, స్వీపర్ పుష్ప, బాల కుమార్, పేర్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. కాగా దొరికిన పసికందును తల్లి లక్ష్మీనారాయణమ్మకు అప్పగించి తల్లి బిడ్డను వన్ స్టాప్ సెంటర్ కు తరలించామని దీనిపై పూర్తి విచారణ చేపట్టడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఏఎస్ఐ శంకర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్, శ్రీరాములు, శ్రీకాంత్, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి: సిఐటియు

- కేంద్ర ప్రభుత్వ విధానాలపై నాయుడుపేటలో నిరసన కార్యక్రమం
- అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మిక సంఘాల ఆందోళన
- కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాటం కొనసాగిస్తామని నేతలు



**నాయుడుపేట – సూర్య వాస్తవం :**కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నాయుడుపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు జి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను క్షీణింపజేసే విధంగా లేబర్ కోడ్స్‌ను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టాల అమలుతో కార్మికుల భద్రత, వేతన హక్కులు, ఉద్యోగ భరోసా వంటి అంశాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన పేర్కొన్నారు. కార్మిక వర్గాల ప్రయోజనాలను పక్కన పెట్టి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఈ చట్టాలు రూపొందిం చబడ్డాయని విమర్శించారు.సిఐటియు తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఈ లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.సిఐటియు నాయుడుపేట మండల కార్యదర్శి శివ ముకుంద మాట్లాడుతూ కార్మికుల జీవన ప్రమాణాలను కాపాడుకోవాలంటే ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో ఉద్యమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఆటో యూనియన్ జిల్లా నాయకులు సతీష్, నాయకులు అబ్దుల్లా, దిలీప్, మున్సిపల్ యూనియన్ నాయకులు అనిల్, రాజేష్, అజయ్, వరమ్మతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## నూతన ఆర్థిక సంవత్సరానికి ఉపాధి పనులతో శ్రీకారం

**- మేనకూరు గ్రామంలో ఎంఎన్ఆర్ఈజీఏ పనుల ప్రారంభం**


**- శ్రామికులతో కలిసి పనులు ప్రారంభించిన జడ్పీటీసీ సభ్యురాలు కట్టా జ్యోతి రెడ్డి**



**నాయుడుపేట– సూర్య వాస్తవం** :నాయుడుపేట మండలంలోని మేనకూరు గ్రామపంచాయతీలో నూతన ఆర్థిక సంవత్సర ప్రారంభం సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఏ) కింద ఉపాధి పనులను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాయుడుపేట జడ్పీటీసీ సభ్యురాలు కట్టా జ్యోతి రెడ్డి శ్రామికులతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, గ్రామీణ శ్రామికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను గ్రామీణ శ్రామికులు సద్వినియోగం చేసుకుని తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు.నూతన ఆర్థిక సంవత్సరాన్ని శ్రామికులతో కలిసి ఉత్సాహభరితంగా ప్రారంభించడం ఆనందదాయకమని ఆమె తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ భాను ప్రియా రెడ్డి, టీఏ గోవర్ధన్, సర్పంచ్ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మైలారి రమణయ్యతో పాటు గ్రామ శ్రామికులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ వైభోగం

**- పరవశించిన భక్తజనం**



**పులివెందుల –సూర్య వాస్తవం :** పులివెందులలోని అమ్మవారి శాలలో శ్రీరామనవమి వేడుకలలో భాగంగా బుధవారం సీతారాముల కళ్యాణ వైభవంతో భక్తులు పరవశించారు. బుధవారం నవమి వేడుకలలో భాగంగా అటు భద్రాద్రి, ఇటు ఒంటిమిట్ట ఆలయాలలో వైభవంగా జరిగే కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని పులివెందులలోని అమ్మవారి శాలలో ఆర్యవైశ్య సంఘం మరియు అనుబంధ సంఘాల మరియు ఉభయదారులచే ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం కనులు పండుగగా నిర్వహించారు అనంతరం హాజరైన భక్తజనానికి అల్పాహార విందును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రసాదిత అద్భుతమైన ఫలం తాటి ముంజలు

**- తాటి ముంజలు వచ్చేశాయి**



**పులివెందుల– సూర్య వాస్తవం :**

వేసవిలో తాటి ముంజలు రుచికి ఆరోగ్యానికి ఆరోగ్యం లభిస్తుంది. లేత తాటి ముంజలు తింటే ఆ అనుభూతి వేరు. ఆ టేస్ట్ వేరు. పల్లె టూరు నుంచి పట్నం వరకూ ఈ తాటి ముంజల కోసం ఏడాదంతా ఎదురు చూస్తారు పట్టణాల్లో కాస్త ధర ఎక్కువయినా కొనుగోలు చేసి మరీ తాటి ముంజలను తింటారు. వాటిలో భాగంగా పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు తాటి ముంజలు అమ్మకాలు జరుగుతూ ప్రత్యక్షం కాగా ప్రజలు వాహనదారులు తాటి ముంజల కోసం పెద్ద సంఖ్యలో పాల్గొని కొనుగోలు చేయడం జరుగుతుంది.

ఈ సందర్భంగా కొనుగోలుదారులు మాట్లాడుతూ... వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించే ప్రకృతి ప్రసాదిత అద్భుతమైన ఫలం తాటి ముంజలు, తింటుంటే ఆ కిక్కే వేరప్పా అంటూ,ఈ తరం వారు కూడా తాటి ముంజల పట్ల ఆకర్షితులవుతున్నారంటే దాని రుచి గురించి వేరే చెప్పాల్సిన పనిలేదని, తాటి ముంజలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, తాటి ముంజల్లో ఉండే నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల వడదెబ్బ తగలకుండా శరీరాన్ని చల్లబరుస్తాయనివేసవి కాలంలో లభించే ఈ తాటి ముంజలు తినడానికి ఎంత రుచో ఆరోగ్యాన్ని రక్షించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి తెలిపారు.

# లబ్ధిదారుల ఇళ్ల వద్దే పింఛన్ల పంపిణీ







**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం**

పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని యనుమలపల్లిలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని, లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి స్వయంగా పింఛన్లను అందజేశారు.లబ్ధిదారులు నాగలక్ష్మమ్మకు రూ. 4,000, ప్రసాద్ (చేనేత పింఛన్)కు రూ. 4,000, మరియు నాగరాజుకు మెడికల్ పింఛన్ కింద రూ. 15,000 నగదును అధికారులు అందజేశారు. పింఛన్లు సకాలంలో అందుతున్నాయా, సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది అనే విషయాలను కలెక్టర్ గారు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఒకటో తేదీ ఉదయమే పింఛన్ అందుతున్నందుకు లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పింఛన్ల పంపిణీ ప్రక్రియను సమీక్షించిన మంత్రి వంద శాతం పంపిణీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పిడి నరసయ్య ,డిపిఎం రామిరెడ్డి,సత్యనారాయణ , కమిషనర్ క్రాంతి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, సచివాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**చేనేతలకు ఉచిత విద్యుత్ ధ్రువపత్రాల పంపిణీ**

చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ పథకం అమలులో భాగంగా, బుధవారం ఎనుములపల్లిలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. చేనేత కార్మికులకు: నెలకు 200 యూనిట్లు ఉచితం. 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,04,488 కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది.గత ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు ఎదుర్కొన్న చేనేత రంగాన్ని ఆదుకోవడం, నేతన్నల ఆర్థిక భారాన్ని తగ్గించి వారి జీవనోపాధిని మెరుగుపరచడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో ఉత్పత్తి సామర్థ్యం పెరిగి, చేనేత రంగం మళ్ళీ పుంజుకుంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు తధితరులు పాల్గొన్నారు.

**శింగనమలలో...** సింగనమల మండలం కలమడి గ్రామంలో ఏప్రిల్ ఒకటవ తారీఖున కూటమి ప్రభుత్వం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం సందర్భంగా సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు పెన్షన్ కి అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేసిన కల్లుమడి తెలుగుదేశం పార్టీ నాయకులు, ఓబిరెడ్డి, శశిధర్ నాయుడు, జనసేన కార్యకర్తలతో కల్లుమడి గ్రామ పంచాయతీ సెక్రెటరీ లీలావతి. సచివాలయ సిబ్బంది కళ్యాణి గ్రామ విఆర్వో, అగ్రికల్చర్ నారాయణమ్మ కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కె. ఓబిరెడ్డి,శశిధర్ నాయుడు,డీలర్ కంబగిరి, హెచ్ ఎల్ సి చైర్మన్ ఓబుల రాజు, హెచ్ ఎల్ సి డైరెక్టర్ మల్లికార్జున,రోడ్డు కాంట్రాక్టర్ పెద్ద నటరాజు,గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేష్,టిడిపి కార్యకర్తలు,బాల రంగయ్య శేఖర్ అప్ప,శంకర, కృష్ణ జయరాం, రామమూర్తి కృష్ణమూర్తి,వెంకటేష్ రాజు జనసేన కార్యకర్త,మధు ఇంకా తదితర కార్యకర్తలు కూటమి ప్రభుత్వం అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు వికలాంగులు వితంతువులు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

**చిత్తూరులో...** చిత్తూరు నగరపాలక పరిధిలో 35వ వార్డు న్యూ కయనికట్టు వీధిలో ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను బుధవారం కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో కలసి పంపిణీ చేశారు. కయనికట్టు వీధిలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ సొమ్ములను అందించారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

### - దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

**పులివెందుల - సూర్య వాస్తవం**





దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా పురస్కారం ఎప్పుడు అని, దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూన్యాయస్థానాలు చట్టాన్ని చదువుతాయి కానీ చట్టాన్ని మార్చే సర్వాధికారాలు పార్లమెంటుకే ఉంటాయి అని ఆయన అన్నారు. కావున సిక్కులకు బౌద్ధులకు ఇచ్చిన ఎస్సీ హోదా ఎస్సీ దళిత క్రైస్తవులకు ఎందుకు ఎవరని ఆయన ప్రశ్నించారు. రంగనాథన్ మిశ్రా కమిషన్ నివేదికను అమలు చేసి దళిత క్రైస్తవ జాతిని సంరక్షించాలని, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తక్షణమే తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక పంపాలని ఆయన డిమాండ్ చేశారు.దళిత క్రైస్తవుల పై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. దళిత క్రైస్తవుల అంశంపై ఎలువడిన తాజా సుప్రీంకోర్టు తీర్పు పై తీవ్రంగా ఖండించారు .ఈ తీర్పు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ ,15, ఆర్టికల్, 25, లను నేరుగా ఉల్లంఘిస్తున్నద నీ ఆయన పేర్కొన్నారు, ఈ విషయాన్ని ఆర్టికల్ 15 ప్రకారం, మతం, కులం, ఆధారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతుంది ఆయన అన్నారు. ఆర్టికల్ 25, ప్రకారం ప్రతి మనిషికి తమ మతం, దైవంగా కొలుచుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది ఆ హక్కు మతం మారిన మారకపోయినా ఇష్ట దైవాన్ని పూజించుకునే స్వేచ్ఛ ప్రతి భారతీయునికి పౌరునికి రాజ్యాంగం ప్రకారం, (25,28)25, నిబంధనలో ప్రవేశకలో ఆరాధనలో స్వేచ్ఛ అనే పదములో చాలా స్పష్టముగా లిఖించబడి ఉంది అన్నారు. కోర్టులో రాజ్యాంగం స్ఫూర్తిని వదిలి అధికార మత రాజకీయ స్ఫూర్తితో తీర్పులిస్తున్నాయని, ఎస్సీలు మతం మారడం ఉండదు అన్నారు. రాజ్యాంగం సాధన అయితే ఇటీవల వెలబడుతున్న సుప్రీంకోర్టు తీర్పును మారుతున్న రాజకీయ పరిమాణాలు వివిధ కమిషన్ నివేదికల నేపథ్యంలో, షెడ్యూల్ కులాల రిజర్వేషన్, మనుగడపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి అన్నారు. ముఖ్యంగా రిజర్వేషన్ విషయంలో వినిపించే క్రిమి లేయర్, అనే అంశాన్ని ఎస్సీ సామాజిక వర్గాలన కు వర్తింప చేయడం అనేది వాస్తవ విరుద్ధమని చక్కగా కనిపిస్తుంది అన్నారు. క్షేత్రస్థాయిలో గమనిస్తే, దళిత,కుటుంబాలలో మొదట తరం పొందిన ఉద్యోగాలు మెజారిటీగా చిన్న స్థాయి వే తప్ప, నిర్ణయాధిక రాలు కలిగిన ఉన్నత పదవులు కావు అన్నారు. ఆర్థికంగా స్వల్పంగా కుదుటపడినంత మాత్రాన సమాజంలో ఆ వ్యక్తికి ఎదుర్కొనే కుల వికక్ష అంతరించిపోదు అన్నారు.ఆర్థిక అభివృద్ధి అంటే సామాజిక ఎదుగుదల కాదని, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రాన్ని గమనిస్తే అది కేవలం పార్టీ మధ్య పోరాటంలో కాకుండా, లోతైన సామాజిక పునాదులను కదిలించి ఒక వ్యూహంగా కనిపిస్తుంది అన్నారు. దళిత క్రైస్తవ వర్గాలే లక్ష్యంగా సాగుతున్న ఈ సామాజిక చదరంగం, ద్వారా స్వచ్ఛంద సంస్థల ఆర్థిక మామూలు దెబ్బ తీయడం ద్వారా, వాటి ద్వారా లబ్ధి పొందే లక్షలాదిమంది పేదల దళిత, క్రైస్తవ విద్యార్థుల భవిష్యత్తుపై దెబ్బ కొట్టే ప్రయత్నం జరుగుతుంది అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను కేవలం మతంతో ముడి పెట్టడం ద్వారా, దళిత సమాజంలో హిందూ దళిత, క్రైస్తవ దళిత, అనే విభజన రేఖను గీసి, వారి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని లోతైన రాజకీయ ఎత్తుగడ అని ఆయన అన్నారు. దళిత క్రైస్తవ ఐక్యతను విచ్ఛిన్నం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకెళుతున్నదని, దళిత క్రైస్తవ ఓటు బ్యాంకులను అయోమయం సృష్టించి, వారి రాజకీయ ప్రాబల్యాన్ని తగ్గించే వ్యూహమే ఇందులో దాగి ఉందని ఆయన అన్నారు.ప్రభుత్వం అన్ని మతాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీతారాముల కల్యాణంలో భక్తజన సందోహం

- దాదాపు 80 వేల మంది భక్తులు
- టీటీడీ--ప్రభుత్వ సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు
- సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసిన రామభక్తులు
- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



**ఒంటిమిట్ట - సూర్య వాస్తవం**

కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో దాదాపు 80 వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి దివ్య కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. టీటీడీకి చెందిన అన్ని విభాగాలు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశాయి. ఈ ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో విశాలమైన 121 గ్యాలరీలను ఏర్పాటు చేసి, భక్తులు సౌకర్యవంతంగా కూర్చుని కల్యాణోత్సవాన్ని వీక్షించేలా చర్యలు తీసుకున్నారు. కల్యాణానికి విచ్చేసిన ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణాలను టీటీడీ అందించింది. ప్రతి భక్తుడికి లెమన్ రైస్, కేసరి, బిస్కెట్ ప్యాకెట్, మ్యాంగో జ్యూస్, వాటర్ బాటిల్, స్వీట్, కారా పదార్థాలతో కూడిన కిట్‌ను అందజేశారు. గ్యాలరీలలో భక్తులకు శ్రీవారి సేవకులు నిరంతరం మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు పంపిణీ చేశారు. నడిచి వచ్చే భక్తుల కోసం 11 ప్రాంతాల్లో, ఆలయ సమీపంలో 3 వేల మంది భక్తులు వేచి ఉండేలా ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేశారు. పానకం, మజ్జిగ, చలివేంద్రాలు, వాటర్ కూలర్లు, సిబ్బంది అందుబాటులో ఉంచారు. శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు 21 ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. అలాగే ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాల నుండి కల్యాణ వేదిక వరకు టీటీడీ 20 ఉచిత బస్సులను నడిపింది. భక్తుల ఆరోగ్య పరిరక్షణకు 13 వైద్య శిబిరాలు, 35 మంది వైద్య నిపుణులు, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 8 అంబులెన్సులు సిద్ధంగా ఉంచి అవసరమైన వైద్యసేవలు అందించారు. పారిశుద్ధ్య పరిరక్షణలో భాగంగా 250 మరుగుదొడ్లు ఏర్పాటు చేసి, 3,268 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించారు. సుమారు 2,600 మంది శ్రీవారి సేవకులు, ప్రభుత్వ, పోలీస్, టీటీడీ సిబ్బంది సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించారు. శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ఎస్వీబీసీ ద్వారా హెచ్‌డీ నాణ్యతతో ప్రసారం చేయగా, ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు వీక్షించి ఆధ్యాత్మికానందాన్ని పొందారు.

## మాణికం ఠాగూర్‌కు ఒక్క తెలుగు ఎంపీ అయినా మద్దతివ్వకపోవడం ఈ గడ్డ చేసుకున్న దౌర్భాగ్యం

(మొదటిపేజీ తరువాయి)

చేతిలో కీలుబొమ్మలుగా, బీజేపీకి బానిసలుగా మారారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలి, స్వలాభం కోసం పనిచేస్తున్న ఎంపీలంతా తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. బుధవారం లోక్ సభలో అమరావతి చట్టబద్ధత బిల్లును కేంద్రం ప్రవేశపెట్టడం తెలిసిందే. దీనిపై జరిగిన చర్చలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణికం ఠాగూర్ ప్రసంగించారు. ఈ నేపథ్యంలోనే, తెలుగు ఎంపీలపై షర్మిల విరుచుకుపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు.

పార్లమెంట్ వేదికగా ఏపీ విభజన హామీల గురించి గళం విప్పిన మాణికం ఠాగూర్‌కు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. అయితే, ఆయన మాట్లాడుతున్నప్పుడు రాష్ట్రం నుంచి గెలిచిన ఒక్క ఎంపీ కూడా మద్దతుగా నిలబడకపోవడం తెలుగుగడ్డ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. "మన ఎంపీలకు స్వలాభం మిన్న, రాష్ట్ర ప్రయోజనాలు సున్నా. పేరుకు మాత్రమే వేర్వేరు పార్టీల ఎంపీలు, కానీ అందరూ మోదీకి భజనపరులే. బీజేపీ బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప, 11 ఏళ్లు గడుస్తున్నా హోదా ఏమైందని అడిగే దమ్ము ఒక్కరికీ లేదు" అని షర్మిల ధ్వజమెత్తారు.
కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తామని లిఖితపూర్వకంగా చెబుతున్నా, రాజధాని అమరావతి నిర్మాణానికి సాయం చేయలేమని స్పష్టం చేస్తున్నా ఎంపీలు నోరు మెదపడం లేదని ఆమె విమర్శించారు. ఇప్పటివరకు విభజన హామీలలో 5 శాతం కూడా అమలు కాలేదని, అయినా మన ఎంపీలు మౌనం వహిస్తూ 'గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారని' ఘాటుగా వ్యాఖ్యానించారు.
"2014లోనే విభజన హామీల విలువ 5 లక్షల కోట్లు. అది మన చేతిలో ఉన్న చెక్కు లాంటిది. కానీ మన ఎంపీల అసమర్థత వల్లే దాన్ని ఎన్‌క్యాష్ చేసుకోలేకపోతున్నాం. తెలుగువారి ఆత్మగౌరవాన్ని, పౌరుషాన్ని ప్రధాని మోదీ కాళ్ల దగ్గర తాకట్టుపెట్టారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా ప్రశ్నించే ధైర్యం లేని 25 మంది లోక్‌సభ, 11 మంది రాజ్యసభ సభ్యులు వెంటనే రాజీనామా చేయాలి" అని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.